

2లో

## న్యాయవాదుల సహకారంతోనే
# కేసుల సత్వర పరిష్కారం


హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్ సేన్ రెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 21, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు

# ఇన్‌చార్జీల పాలన ఇంకెన్నాళ్ళు?

పడకేసిన ప్రత్యేక పాలన.. ఎన్నికల నిర్వహణకు అనేక అవరోధాలు

ఆవిరవుతున్న ఆశావాహుల ఆశలు

ఎన్నికల నిర్వహణకు స్పష్టతనివ్వని ప్రభుత్వం.. సందిగ్ధంలో అధికారులు

హైకోర్టును మరింత సమయం కోరేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

2లో

భువనగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. పాలక వర్గాల గడువు ముగియ డంతో, నెలల తరబడి ప్రత్యేక అధికారుల పాలనలో నెట్టుకొస్తున్న పంచాయతీల్లో, ప్రత్యేక అధికారుల పాలనతో కొత్త చిక్కులు తప్పడం లేదు. అసలే ఉన్నసమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాల్లో, ఒక్కోఅధికారికి మూడు నాలుగు పంచాయతీల నిర్వహణబాధ్యతలు అప్పగించడం, వారు చుట్టపు చూపుగానేపల్లెల్లో పర్యటనలు చేస్తుండటంతో, సమస్యల చిట్టాఅంతకంతకు పేరుకుపోతున్నాయి.ప్రధానంగా తాగునీటి సమస్యలతో ప్రజలకుఇబ్బందులు తప్పడం లేదు. మిషన్‌భగీరథ పైపులైన్ల లీకేజీలువారాల తరబడి పరిష్కారం లేకపోవడం, పాడైనచేతిపంపులు నెలల తరబడి మరమ్మతులు చేయకపోవడం, పారిశుద్ధంపై పర్యవేక్షణ కొరవడటం వంటి సమస్యలతో పంచాయతీలు విలవిల్లాడుతున్నాయి. కనీసం గ్రామాల్లో చెడిపోయిన వీధి దీపాలను మరమ్మతులు చేపట్టే నాధుడే దిక్కుమొక్కు లేకుండా పోయారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని గ్రామపంచాయతీలో వీధిలైట్లు లేక అంధకారంలో కొనసాగుతున్న పరిస్థితులు సైతం లేకపోలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు, విధుల భారంతో వారానికోసారి కూడా అటువైపు కన్నెత్తి పోతుండడంతో పల్లెల్లో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది.

## కూతుర్ని కడతేర్చిన
# కసాయి తండ్రి

మద్యం మత్తులో 12 నెలల చిన్నారిని నేలకేసి కొట్టిన తండ్రి..
ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పసిపాప మృతి..

2లో



బీబీనగర్, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో వరుసగా నీటిలో దూకి మృత్యువు ఒడిలోకి వెళ్లిన సంఘటనలు అందరిని మనసులను కలిచి వేసాయి. ఈనెల 18 న మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో గల లెవెల్ బ్రిడ్జిపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో నాచారం కు చెందిన గుండె నరేష్ వాగు దాటే ప్రయత్నం లో కొట్టుకుపోయి మృత్యువు ఒడిలోకి చేరుకున్నాడు.



చావు పిలుస్తుందని ఒకరు..

మృత్యువుకు ఎదురుగా మరొకరు...

గాలింపు చర్యలు అనంతరం లభించిన మృతదేహాలు

భయాందోళనకు గురవుతున్న పట్టణవాసులు

ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

2లో



# మృత్యువు ఒడిలోకి యువకులు..

# మృత్యువు ఒడిలోకి యువకులు..

చావు పిలుస్తుందని ఒకరు..

మృత్యువుకు ఎదురుగా మరొకరు...

గాలింపు చర్యలు అనంతరం లభించిన మృతదేహాలు

భయాందోళనకు గురవుతున్న పట్టణవాసులు

ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



**బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో వరుసగా నీటిలో దూకి మృత్యువు ఒడిలోకి వెళ్లిన సంఘటనలు అందరిని మనసులను కలిచి వేసాయి. ఈనెల 18 న మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో గల లెవెల్ బ్రిడ్జిపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో నాచారం కు చెందిన గుండె నరేష్ వాగు దాటే ప్రయత్నం లో కొట్టుకుపోయి మృత్యువు ఒడిలోకి చేరుకున్నాడు. మూడు రోజుల గాలింపు చర్యల అనంతరం శనివారం ఉదయం అన్నంపట్ల గ్రామ శివారులో ఎంత దేహం లభ్యమైనది. హనుమకొండ జిల్లా రాంనగర్ కు చెందిన బర్ల సురేందర్ రామంతపూర్ లో నివాసం ఉంటూ ఐ సి ఐ సి బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తున్న సురేందర్ శుక్రవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి బీబీనగర్ పెద్ద చెరువు వద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సురేందర్ తనను చావు నన్ను పిలుస్తుంది అంటూ అతడి ఫోన్లో చేసిన వాయిస్ రికార్డు వైరల్ గా మారింది. తనను గత పది రోజులుగా చావు రమ్మని కోరుతున్నదని దీంతో నేను చావు వద్దకు వెళ్ళిపోతున్నట్లు, ఇందులో ఎవరి ప్రమేయం లేదంటూ వాయిస్ రికార్డ్ తన బంధువులకు పంపి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత పది రోజులుగా మనస్తాపంతో బాధపడుతూ సురేందర్ తనకు ఎలాంటి ఆర్థిక సమస్యలు లేవని, నా చావుకు ఎవరూ కారణం కాదని, నా భార్య పిల్లల్ని ఎవరు ఇబ్బందులకు గురి చేయవద్దని ఒక అంటూ వాయిస్ రికార్డులు పంపి శుక్రవారం ఉదయం బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో బృందం గాలింపు చర్యలను నిలిపివేసింది. గమనించిన సురేందర్ భార్య సంధ్యారాణి భర్త మరణం తట్టుకోలేక అదే చెరువులో దూకి ఆత్మ హత్యయత్నం కు పాల్పడింది. ఇది గమనించిన స్థానిక పోలీసులు ఆమెను కాపాడారు. సురేందర్ కుమారుడు సాత్విక్ తన తల్లిని ఆత్మహత్య చేసుకోవద్దని ప్రాధేయపడిన సంఘటన అందరిని కంటతడపెట్టించి అందరి మనసులను కదిలించాడు. గాలింపు చర్యలు శుక్రవారం రాత్రి వరకు కొనసాగించారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో సురేందర్ మృతదేహం గుర్తించి పోస్టుమార్టం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి. వరుసగా రెండు సంఘటనలు బీబీనగర్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి...బీబీనగర్ పెద్ద చెరువులో వరుసగా జరుగుతున్న సంఘటనలతో బీబీనగర్ పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తరచుగా బీబీనగర్ చెరువులో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు, ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటనలు జరుగుతున్న ప్రజా ప్రతినిధులు అధికారులు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం పట్ల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే అతిపెద్ద చెరువు ఉండడం, ఇలాంటి సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్న ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు, చర్యలు తీసుకోకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో అనే భయంతో బ్రతకాల్సి వస్తుందని పట్టణవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



# పల్లెల్లో అస్తవ్యస్తం

పడకేసిన ప్రత్యేక పాలన

ఎన్నికల నిర్వహణకు అనేక అవరోధాలు

ఆవిరవుతున్న ఆశావాహుల ఆశలు

ఎన్నికల నిర్వహణకు స్పష్టతనివ్వని ప్రభుత్వం

సందిగ్ధంలో అధికారులు

హైకోర్టును మరింత సమయం కోరేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

**భువనగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

దేశానికి పట్టుకొమ్మలుగా ఉండే గ్రామ సీమలు నేడు నెల తరబడి నుంచి ప్రజా పరిపాలన చేయడానికి గత 18 నెలలుగా ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామ పంచాయతీల పాలన ప్రత్యేక అధికారుల సారథ్యంలో కొనసాగుతున్నదంతో పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకపోతున్నాయి. దీంతోపంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రామీణ పాలన గత కొన్ని నెలలుగా ప్రత్యేక అధికారుల ఆధీనంలోనే సాగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 1,740 గ్రామపంచాయతీలు, 73మండల పరిషత్ సమితులు, 73జిల్లా పరిషత్‌తో పాటు పలు మున్సిపాలిటీలు ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామాల్లో మౌలిక సమస్యలు పరిష్కారం నోచుకోక ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయి తప్ప సమస్యలు మాత్రం తీయడం లేదు .ఈ ప్రత్యేక అధికారుల పాలన పల్లె ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెట్టిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**ఎన్నికలు ఎందుకు ఆలస్యం?**

రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ గ్రామపంచాయతి ఎన్నికలు వాయిదా పడుతూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతం వరకు పెంచే బిల్లులు ఆమోదం కోసం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, అప్పటివరకు ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు . అప్పటివరకు ఎన్నికల నిర్వహించలేవని తమకు మరింత అవకాశం ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ప్రభుత్వం కోరనుంది.

**ప్రజలలో అసంతృప్తి..**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల గ్రామస్థులు, సర్పంచ్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తున్నారు. ప్రజల ఓటుతో వచ్చిన స్థానిక ప్రతినిధులకే అభివృద్ధి కర్తవ్యాలు అప్పగించాలని, ప్రత్యేక అధికారి ఎప్పటికీ ప్రజల సమస్యలను లోతుగా అర్థంచేసుకోలేకపోతున్నారని రాజకీయ పక్షాల నేతలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.. ప్రత్యేక అధికారుల పాలన ఎక్కువ కాలం కొనసాగితే గ్రామీణ ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది. పల్లెల్లో అభివృద్ధి ప్రణాళికలు స్తబ్దతకు గురవుతాయి. స్థానిక అవసరాలు అర్థం చేసుకునే సర్పంచ్, వార్డులో పోటీ చేసి గెలిచిన సభ్యులు లేకపోవడంతో పల్లెల అభివృద్ధి దిశారహితంగా మారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. కానీ సర్కారు పొడిగింపుని కోరుతోంది. ఈనేపథ్యంలో గ్రామీణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**గతంలో ఎన్నికలు జరిగింది ఇలా..**

2019 జనవరిలో జరిగిన ఎన్నికలుఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలుఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేటలో 475,యాదాద్రి భువనగిరిలో 421. ఆయా జిల్లాలో 2019 జనవరి24, 27, 30 తేదీల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా సర్పంచ్ఎన్నికలు మూడు దఫాలుగా జరిగాయి. కొత్తగా ఎన్నికైన పాలవర్గాలు ఫిబ్రవరి2న సమావేశం నిర్వహించి కొలువుదీరినందున 2024 ఫిబ్రవరి1తో వారి గడువు ముగిసింది. ఫిబ్రవరి 2నుంచిప్రత్యేక అధికారులకుపాలన బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఆదేశాలు ఇచ్చి ఆపై ఆపేసి?**

పంచాయతీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. వాటిని సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం2023 డిసెంబర్లోనే ఆదేశాలు జారీ చేసింది. జీపీపాలకవర్గాల గడువు 2024 ఫిబ్రవరి ఒకటితో పూర్తవుతున్న నేపథ్యంలోఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనేచేపట్టాలని అప్పట్లోనే కలెక్టర్లకు ఆదేశాలు (లెటర్ నంబర్ 921/టీఎస్ఈసీపీఆర్/2023) జా రీ చేసింది. అక్కడితో ఆగకుండా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎంత మందిఓటర్లు ఉన్నారో..? వారికి తగ్గట్టుగా ప్రిసైడింగ్, పోలింగ్అధికారులను ఎంతమందిని నియమించాలో నిర్దేశిస్తూ స్పష్టమైనఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ బాక్స్ లో సైతం జిల్లా కేంద్రాలకు తెప్పించి నమూనా బ్యాలెట్లను ముద్రించడంతోపాటు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేశారు. నిబంధనల మేరకు చూస్తే.. రాజ్యాంగంలోని243(3)(ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోనిసెక్షన్ 14(2) ప్రకారం గ్రామ పంచాయతీ పాలకవర్గపదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోపు ఎన్నికలనునిర్వహించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘమే తన ఉత్తర్వుల్లోపేర్కొన్నది. కానీ, రిజర్వేషన్లఅంశాలు తేలకపోవడంతో పంచాయతీ ఎన్నికలపై నీలినీడలుకమ్ముకున్నాయి. గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నిర్వహణకు మరింత సమయం పట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో మరికొంత కాలం అధికారుల పాలల్లోనే కొనసాగనుంది.



# కూతుర్ని కడతేర్చిన తండ్రి

మద్యం మత్తులో 12 నెలల చిన్నారిని నేలకేసి కొట్టిన తండ్రి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పసిపాప మృతి.

**సూర్యాపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** మద్యం మత్తులో 12 నెలల చిన్నారిని ఓ కసాయి తండ్రి నేలకేసి కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటన సూర్యాపేట జిల్లాలో ఇవాళ ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.జిల్లా కేంద్రంలోని ప్రియాంక కాలనీలో జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. భార్యాభర్తలు గొడవ పడుతుండగా గట్టిగా ఏడుస్తున్నచి న్నారి భవిజ్ఞ(1)ని కన్నా తండ్రి,రెండు కాళ్లు పట్టి నేలకేసి కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అపస్మారక చితికి చేరుకుంది. కొన ఊపిరితో ఉన్న పాపను తల్లి,బంధువులు ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూచిన్నారి, మృతి చెందింది. హత్య చేసి పరారైన నిందితుడ్ని స్థానికులు పట్టుకుని పోలీసు లకు అప్పగించారు. కన్న తండ్రి చేతుల్లో చిన్నారి మృతి చెందడంతో బంధువులు విలపిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది. అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

న్యాయవాదుల సహకారంతోనే

# కేసుల సత్వర పరిష్కారం

హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్ సేన్ రెడ్డి

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 20 :**కేసుల సత్వర పరిష్కారం కావాలంటే న్యాయవాదుల సహకారం వుండాలనిహై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్ సేన్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కోర్ట్ లో న్యాయవాదులనుద్దేశించి అయన మాట్లాడారు. జస్టిస్ విజయసేన్ రెడ్డి నల్లగొండ జిల్లా న్యాయమూర్తుల కాన్ఫరెన్స్ కు వచ్చిన సందర్భంగా, బార్ అసోసియేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశంలో అయన ముఖ్య అతిధిగా ప్రసం గించారు. న్యాయవాదులు ఆర్థికంగా ఆలోచించకుండా వృత్తి లో రానించినట్లయితే సమాజంలో మంచి పేరు ప్రాఖ్యతులు సంపాదించవచ్చున్నారు. సేవా దృక్పథం తో పనిచేయాలన్నారు. నల్లగొండ జిల్లా స్ఫూర్తిదా యకమైనదని ఎంతోమంది న్యాయకోవిధులకు నిలయమన్నారు. న్యాయవాదుల సహకారంతోనే నల్లగొండ జిల్లా కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో ముందున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంత రెడ్డి, మంద నగేష్, జీపీ నాంపల్లి నర్సింహా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి జవహర్ లాల్, వెంకట్ రమణా రెడ్డి, వెంకట్ రమణ రావు, రంజిత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, గుండె వెంకటేశ్వర్లు, మల్లేపల్లి ఆది రెడ్డి, సిరిగిరి వెంకట్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

**ఇండ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసుకోవాలి**

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

**భువనగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.శనివారం ఆయన భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ని ఇళ్లు మంజూర య్యాయని, ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్న వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్ల పనులు వెంటనే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇదే గ్రామానికి చెందిన లబ్ధిదారుడు రాచకొండ పాండు ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇంటి పనులు స్లాబ్ లెవల్ వరకు పూర్తయ్యాయా? ఫోటోలు తీసి బిల్లులు మంజూరు చేసారా అని హౌసింగ్ ఏఈని ప్రశ్నించారు. రాచకొండ పాండు మాట్లాడుతూ, గత 10 సంవత్స రాలుగా ఇల్లు కోసం ఎదురుచూశానని. గత ప్రభుత్వంలో ఎలాంటి సహాయం లభించలేదని,అయితే ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ పక్షాల కతీతంగా అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తోందని, ఇప్పటి వరకు రెండు దశల్లో నాకు బిల్లులు మంజూరయ్యాయని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల్లో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి : మేడి హరికృష్ణ

**చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



క్రీడల్లో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. అండర్ 14 విభాగం జిల్లా స్థాయి వాలీబాల్, అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆక్స్ ఫర్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్వర్, సాయి ప్రణీత్, చేకూరి శ్రావ్య లను శనివారము హరికృష్ణ సన్మానించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్,వ్యాయామ ఉపాధ్యాయుడు లింగస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హామీ మేరకు పించన్లు పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



మందా కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగులకు 4000 రూపాయల నుండి 6 వేల రూపాయల వరకు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కల్లుగీత కార్మికులకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, పక్షపాతం వచ్చిన వాళ్లకు 15000 పెన్షన్ ఇవ్వాలని, చేయూత పింఛన్దారులకు పెన్షన్ 2000 నుంచి 4000 రూపాయలు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మున్సిపల్ ఆఫీసీ ని ముట్టడించి, కమిషనర్ దండు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ చిట్యాల మండలం ఇన్చార్జి బొబ్బిల నాగరాజ్ యాదవ్, చిట్యాల ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఆధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, కావలి కృష్ణ మాదిగ, పాల కృష్ణ మాదిగ, లింగయ్య, నరసింహా, రాములు, యాదయ్య, నర్సమ్మ, పెంటమ్మ, పార్వతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 20**

నార్కెట్పల్లి మండలంలోని మాండ్రా. తిరుమలగిరి అంగన్వాడీ సెంటర్లో



పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా ఈరోజు గర్భిణీలు బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి ఒక గర్భిణీ ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకి ఎలాంటి అదనపుఆహారం అందించాలి అంగన్వాడి సెంటర్లో అందించే అదనపు ఆహారం గురించి, పిల్లల చేత ఫ్రీ బతుకమ్మ కార్యక్రమం మరియు పోషణ మాసం ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి సార్ గారు,అంగన్వాడీ టీచర్స్ సువర్ణ, సునీత పాల్గొనడం జరిగినది. న్యూస్ కవర్ చేయగలరని మనవి.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 20**

గురుపూజోత్సవం సందర్భంగా నార్కట్పల్లి మండలానికి చెందిన వివిధ పాఠశాలల నుండి 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిట్యాల మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయుని యొక్క పాత్ర చాలా విలువైనదని విద్యకు ఎంత సేవ చేసినా తక్కువే అని ఆయన అన్నారు .ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఐత రాజు యాదయ్య గతంలో నార్కెట్పల్లి గ్రామంలో ఉన్నటువంటి లక్ష్మీ   మ్మపురం పాఠశాలకు భూదానం చేసిన విషయాన్ని గుర్తు చేసి ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సన్మాన గ్రహీతలు ,సిసిఓ భాజమురళి ,సీఆర్పీలు నరసింహ, శంకర్ ,వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ గుడివాడ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**ప్రభాత వార్త కేతేపల్లి సెప్టెంబర్ 20**



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఎంపీపీ ఎస్ గుడివాడ నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు ఎంపీపీ ఎస్ గుడివాడ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శంకర్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యం లో జరిగిన బతుకమ్మ సంబరాలకు కేతేపల్లీ ఎంఈఓ ఎ .రాజేంద్ర ప్రసాద్, కేతేపల్లి కాంప్లెక్స హెచ్ఎం వంటెపాక రఘు, జెడ్ పిహెచ్ఎస్ గుడివాడ జిహెచ్ఎం శ్యామల, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ వీర్లపాటి శ్రీనివాసులు, ఎంపీపీఎస్ కోప్పోలు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఉప్పు సునత,హాజరైనారు. ఈ సందర్భంగా ,ఎంఈఓ కాంప్లెక్స్, హెడ్మాస్టర్ మాట్లాడుతూ చిన్నారుల ప్రదర్శన అద్భుతంగా వుందని విద్యార్థులను ఈ విధంగా సంసిద్ధం చేసిన మహిళా ఉపాధ్యాయునులు నాగమణి మేడం, సబిత మేడం గార్లను అభినందించారు. ఈ సంబరాలకు ఘనంగా ఏర్పాట్లు చేసిన ఈ పాఠశాల ఉపాధ్యాయులు భూపతి ఆంజనేయులు, గ్యార శంకరయ్య వారిని దుర్గం రాజేష్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవార్డు లను ప్రదానం చేసి అభినందించారు.

## సేవా కార్యక్రమాలే పెద్ది ఫౌండేషన్ లక్ష్యం

**కట్టంగూర్,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త,** సేవా కార్యక్రమాలే పెద్ది ఫౌండేషన్ లక్ష   ్యమని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ పేర్కొన్నారు. కట్టంగూర్ ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆకుల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో శనివారం ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, మండల పార్టీ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెవుగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, రెడ్డిపల్లి మనోహర్, పోగుల నరసింహగౌడ్, పోగుల సైదులు గౌడ్, పోగుల అంజయ్యగౌడ్, జిల్లా యాదయ్య, శ్రీపాద పవన్, యర్కల మల్లేష్ గౌడ్, అంతటి గణేష్ గౌడ్ , కళ్ళెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు

**టీపీఏర్పీఏ జిల్లా గౌరవాధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్**



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ఉపాధ్యాయ** వృత్తిలో అంకితభావంతో పనిచేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (టీఏపీఆర్పీఏ) నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుకుడాల గోవర్ధన్ అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేయడంతో ప్రధానోపాధ్యాయురాలు బడుగు అరుణ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో శనివారం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి గోవర్ధన్తో పాటు ఆసంఘం జిల్లా నాయకుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి హాజరై సుధాకర్ రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అంకితభావంతో తాను పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సమానమైన, నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతుందన్నారు. ఉద్యోగ విరమణ అయిన మరుసటిరోజే తాత్కాలిక ఉపాధ్యాయులను లేదా విద్యావాలంటీర్లను నియమిస్తే ప్రతి పాఠశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తాయని తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరము రిటైర్ అయిన అనేక మంది బిల్లులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. జిల్లా నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలాల అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. రజిత, జి. ఉజ్వల, పారిజాత, ఎ. మహేశ్వరి, బి. మహేశ్వరి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నేడు బతుకమ్మ సంబరాలు



**కట్టంగూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త,**

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంగిలి పువ్వు సందర్భంగా కట్టంగూర్ మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించ నున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ బసవోజు వినోద్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు వివరాలను వెల్లడిస్తూ మండలం కేంద్రంలోని అండర్ పాసింగ్ వద్ద నిర్వహించే ఈ సంబరాల్లో ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయనున్నట్టు వారు వెల్లడించారు. కావున లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ కట్టంగూర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాల్లో కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని అందంగా అలంకరించిన రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను పొందాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పాఠశాల లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**మునగాల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ముందస్తుగా మునగాల మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల చేత పలురకాల పూల తో బతుకమ్మలు అలంకరించారు. అనంతరం ఆనందోత్సవాల మధ్య డీజే ధ్వనుల మధ్య విద్యార్థినిలు కోలాట ప్రదర్శనలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి వాతావరణం మధ్య వేడుకలో పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయ పండుగలను ప్రతి ఒక్కరు గౌరవించుకుంటూ చేసుకోవాల్సిన ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంప్రదాయక బద్ధమైన విలువలు నింపేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. భక్తిశ్రద్ధలతో,



ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈవేడుకలు పాఠశాలల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. మండల పరిధిలోని మాంటిసోరి స్కూల్ మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా హైస్కూల్, సాయి గాయత్రి, ట్రినిటీ పాఠశాల తదితర పాఠశాలలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శనివారం ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి నుండి దసరా సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా ఈ వేడుకలను నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోట ఏర్పాటు చేసి విద్యార్థులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. కోలాటాలు వేస్తూ విద్యార్థులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, రామాపురం ప్రాథమిక పాఠశాలల్లో, సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, ఎకలాస్కాన్ పేట, తెల్లబెల్లి, రామచంద్రాపురం, రత్నవరం తదితర గ్రామాలలోని పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి. మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గోపయ్య, బుర్రి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు ఆడే బతుకమ్మ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఎంగిలిపూవుతో ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.

## చేయూత పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి

**మునగాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



మండలపరిధిలోని కలకోవ గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిలా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్‌ను 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి .సైదులు, కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులు ఉప్పరి. పిచ్చయ్య, పాతకోట్ల .సందీప్, కుంబజడ .వీరబాయి, బెల్లంకొండ భద్రమ్మ, గద్దల మంగమ్మ, మునగలేటి వెంకటయ్య, చిర్రా వెంకటయ్య, పాతకోట్ల గోపయ్య, రఘునాథం, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి ఎంకమ్మ, కుంభజడ కవలమ్మ, మునగలేటి సీతమ్మ, కందుకూరి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**చిలుకూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**



మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చిలుకూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సెక్రటరీ షరీఫ్ దిన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్. ఎం ఎస్ ఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అన్ని రకాల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దుల పిచ్చయ్య ముదిగొండ రమణ. వడ్డేపల్లి వెంకటరమణ. నూక పొంగు జానమ్మ. మల్లెపంగు కోటయ్య. కందాల శంకర్. కందుకూరి వెంకటేశ్వర్లు. గజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నివారణ పనులు

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో శనివారం పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించారు. గ్రామవీధుల్లో వీధిలైట్లు వేశారు. స్వచ్ఛతాహి సేవకార్యక్రమం లో భాగంగా మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామ వీధుల్లో చెత్తను తొలగించారు. వీధులను శుభ్రం చేశారు. పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దసరా పండుగ వస్తున్న నేపథ్యంలో గ్రామ వీధుల్లో వెలగని వీధిలైట్ల స్తంభాల మరమ్మతులను జరిపించి వీధిలైట్లు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుకి సన్మానం

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**




తుర్కపల్లి మండలంలోని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన మోడల్ స్కూల్ ఫిజికల్ సైన్స్ పిజిటి డాక్టర్ ఎం వినోద రాణిని శనివారం తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికకావడం పాఠశాలకు సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి అన్నారు. సబ్జెక్టుల వారీగా హోంవర్క్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 4 న పాఠశాలలు పున ప్రారంభం అవుతాయని విద్యార్థులంతా అదే రోజు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీసభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వేనేపల్లి నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## సహజసిద్ధ పద్ధతులతో చీడ, పీడల నివారణ

**కోదాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



సహజ సిద్ధ పద్ధతులతో చీడ, పీడల నివారించవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. శనివారం ఆయన స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, తొగర్రాయి, గణపవరం, ఎర్రవరం గ్రామాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లా డారు. ప్రస్తుతం వాతావరణం తేమతో చల్లగా ఉండడంతో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయన్నారు. వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న నీమస్త్రం, వేప ఆకు, తూటికాడ, కాషాయలు వాడి సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. అలాగే నేలసారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలు

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, జనరల్ సైన్స్, తెలుగు సాహిత్యం, రీజనింగ్ , మెంటల్ ఎబిలిటీ అంశాలపై నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞాన ప్రతిభను వెలికి తీయడానికి, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్. జాన్ పాషా, కర్నాటి శ్రీధర్. అధ్యాపకులు కృష్ణ, మహేష్, కొల్లు. శ్రీనివాస్, ఉపేందర్, తేజశ్రీ, నగేష్, వీరన్న, మదార్ శైలజ, మణి, సుజాత, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



పెద్దవూర సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్మ గూడెం, పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పర్వేదుల, పోతునూరు, ఎనిమిదిగూడెం, ఉట్లపల్లి, వెల్మ గూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలను విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలు వివిధ పూలతో అందంగా పేర్చి, ప్రదర్శించి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. బతకమ్మ పేర్చడంలో ప్రతిభ చూపిన విద్యార్థినీలను ఉపాధ్యాయులు అభినందించారు. పలు పాఠశాలల్లో బతుకమ్మ విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, ప్రధానోపాధ్యాయులు మన్నెం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు నామిరెడ్డి ప్రశాంతి, రహీం, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:



విద్యార్థులకు ఉత్తమమైన, గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులంతా ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం పి ఆర్ టి యు టి ఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులందరి ఏకగ్రీవ ఆమోదంతో అనుముల మండల పిఆర్టియు టీఎస్ అధ్యక్షులుగా చిరెన్ను వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంచి కంటి మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు టిఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మందా సైదులు రావు గౌతమ్, పెనుగొండ సుబ్బారావు, పాంపాటి అరవింద్ కుమార్, నెమలి వెంకటరెడ్డి మెగావత్ లోక్నాథ్, అహ్మద్, నోవా, కుంచెం హరి వర్ధన్, రవి నాయక్, ముక్కా పరశురాం గౌడ్, కున్ రెడ్డి సైదిరెడ్డి, పాంపాటి పాండురయ్య, వాసుదేవుల పుల్లారెడ్డి, అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ “లో మెరిసిన గిరి పుత్రికలు.

త్రిపురారం. ప్రభాతవార్త.



పవిత్రమైన వృత్తిని చేపట్టి సమాజ సేవ చేయాలన్న సంకల్పంతో వెనుక్కి పోని ధైర్యం, కృషి, పట్టుదలతో తాను అనుకున్న లక్ష్యసాధనలో విజయం సాధించారు సోదరీమణులు. నిరుపేద కుటుంబంలో జన్మించి తాను నమ్ముకున్న సిద్ధాంతాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయుడిగా పని చేసి అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పోలీస్ శాఖలో ఉన్నత ఉద్యోగి గా సేవలందిస్తున్న తన తండ్రి బా లు చౌహాన్ స్ఫూర్తితో మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీట్లు సాధించారు మండలంలోని నడిమి తండాకు చెందిన సోదరీమణులు గిరి పు త్రికలైన లావుడి నక్షత్ర, లావుడి పృధ్విజా చౌహాన్. శుక్రవారం ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో నక్షత్ర 418 మార్కులతో నాగర్ కర్నూల్, పృధ్విజా చౌహాన్ 429 మార్కులతో సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందారు. సామాజిక సేవా దృక్పథంతో వైద్యం గురించి పవిత్రమైన సేవ మార్గంగా ఎంచుకొని నిర్దిష్టమైన కార్యాచరణలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి ఫలితాలు సాధించిన వారు తమకు జన్మ నిచ్చిన తండాతోపాటు ప లువు రికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారిని పలువురు ప్రశంసించారు.

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు జయవీర్.



ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 19 :

మండలంలోని నాయకుని తండాలో రెండు కోట్ల ఎనభై లక్షల వ్యయంతో నూతన సబ్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం,బీఆర్ఎస్ పార్టీ సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి, కాలయాపన తోటి కాలం వెళ్లదీసుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ సమస్య తో ఇబ్బంది పడుతున్న, నేడు గిరిజనుల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. గిరిజనులకు భూసమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్ లో భాగంగా అతి త్వరలో పెద్ద మీటింగ్ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేయబోతున్నామని అన్నారు. ఆదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు క్రింద నాయకుని తండా టు సపావత్ తండా, జమ్మన కోట టు పైలాన్, గోదుమడక టు తునికి నూతల, రంగుండ్ల టు లక్ష్మీ పురం లింక్ రోడ్లు వేస్తామనిన్నారు. . వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నియోజక వర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, నాయకులు బిచ్చాలు, నాగేందర్, కొండలు, వెంపటి శ్రీను, బిక్కు, శౌరి,కొండ, సర్మన్ జబ్బార్, శ్రీను, భీలు, తారాసింగ్, శ్రీరాములు, రమేష్, మోతి, పాండు, రంగసాయి,రాజు, నర్సింహా, విద్యుత్ అధికారులు డిఈ శ్రీనివాస్ చారి, ఏడిఈ దీప్తి,తిరుపతయ్య, నాగేశ్వర్ రావు, ఏఈ వెంకట్ రెడ్డి,ఏఈ బిక్షం, ఏ లక్ష్మీ నర్సింహా, లైన్ మేన్స్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ గురుకుల పాఠశాలను సీజ్ చేసిన అధికారులు

పెద్దవూర, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను అనుసరించి మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాలను సీజ్ చేశామని ఎంఈఓ తరి రాము అన్నారు. 18 వ తేదీన జరిగిన బస్సు యాక్సిడెంట్ లో కుమ్మరి గౌతమ్ చక్రశాలి మరణించి నందున పాఠశాలను సీజ్ చేశామని తెలిపారు. ఆదేవిధంగా పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఆర్ఐ చేయనైనది తెలిపారు. పాఠశాల యాజమాన్యానికి నోటీస్ లు ఇచ్చామని తెలిపారు.

## మోడల్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్20

మండల కేంద్రంలోని నిడమనూరు మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఉదయం నుంచి సేకరించినటువంటి రంగురంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో తయారుచేసి ఆటపాటలతో పిల్లలందరూ, ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొని పిల్లలను బతుకమ్మలతో అలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల. డి సంధ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




## వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన.

త్రిపురారం: ప్రభాతవార్త:



చిన్నారులు, కిశోర బాలికలు , గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార లోప సమస్యలు లేకుండా పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, అందులో ప్రధానమైన గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల లోపు ఉండే వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి తెలిపారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా శనివారం స్థానిక అంగన్వాడీ కేంద్రం 1 లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత, ఆ దశలో తీసుకునే పోషకాహారం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని 3 నుండి 5 ఏళ్ల వయసు పిల్లల పోషణ, సంరక్షణతోపాటు బిడ్డ మెదడు, మానసికా భివృద్ధికి ప్రీ స్కూల్ విద్య అవసరమన్నారు. ఆదేవిధంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న పూర్వ ప్రాథమిక విద్య గమనించి ఆయా కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏ. మంగమ్మ, పి ఏలేశ్వరీ తదితరులున్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

త్రిపురారం.ప్రభాతవార్త:



రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించవచ్చు ని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త టి. హిమబిందు అన్నారు. శనివారం మండలంలోని నీలాయిగూడెం, కంప సాగర్ గ్రామాలలో కేవీకే ఆధ్వర్యంలో రైతులకు విత్తనో త్పత్తి కొరకు పంపిణీ చేసిన విత్తనాల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, ఇంచార్జ్ కార్యక్రమాల సమన్వయకర్త కే.చంద్రశేఖర్ నేతృత్వంలో విత్తన ఉత్పత్తి వ్యవసాయ క్షేత్రాల పరిశీలనలో భాగంగా ప్రస్తుత వానాకాలం సీజన్ లో కేవీకే ఆధ్వర్యంలో రూపొందించిన కేవీఎం 1638 రకం వరి పంటల సాగును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు తమ పొలంలోని నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేసుకొని, తమ అవసరాలకు పోను మిగిలిన ధాన్యాన్ని విత్తనాల రూపంలో ఇతరులకు విక్రయించవచ్చన్నారు. దీంతో విత్తనాల కొరత నివారించడంతో పాటు మేలై న విత్తనాలును ఇతర రైతులకు అందించే అవకాశముం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, కె.వి.కె వై పి కిరణ్, రైతులు చిన్న సైదులు సోమయ్య రవి తదితరులున్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

త్రిపురారం. ప్రభాతవార్త:



పువ్వుల పండుగ బతుకమ్మ సంబరాలలో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంగిలి పువ్వుబతుకమ్మకు ముందు నిర్వహించుకునే ముందస్తు బతుకమ్మ సంబరాలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించుకున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 21 నుండి వచ్చే నెల 3 వరకు విద్యాసంస్థలకు దసరా సెలవుల నేపథ్యంలో అన్ని విద్యాసంస్థల్లో రంగురంగుల పూలతో సందేశాత్మ కమైన ఆకర్షణీయంగా తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ విద్యార్థులు ఉపాధ్యాయులు చేరి బతుకమ్మను ప్రాశిష్టతను తెలియజేస్తూ పాటలు పాడారు. అనంతరం సమీపంలోని నీటి వనరులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. దీంతో ఆయా సంస్థల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

*!"గట్టుప్పల్,ప్రభాతవార్త సెప్టెంబర్ 20*

:నల్గొండ జిల్లా:గట్టుప్పల్ గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో మానసికంగా కుంగిపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది.పని లేక, నేసిన వస్త్రాలు కొనుగోలు కాని స్థితి, తినడానికి తిండి, కట్టడానికి బట్టలేని పరిస్థితుల్లో యాదమ్మ జీవితం దరిద్రంతో కొట్టుమిట్టాడుతూనే చివరికి ఉరివేసుకొని ప్రాణాలు విడిచారు.ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని గ్రామస్థులు వాపోతున్నారు. "ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి సంవత్సరానికి ..12,000, రెండో వ్యక్తికి ..6,000 సాయం ఇస్తాం" అని ఇచ్చిన భరోసా కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."మీరు తెల్లబట్టలు వేసుకొని రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు. కానీ ఆ తెల్లబట్టలు నేసిన మమ్మల్ని మాత్రం మరచిపోతారా?" అని స్థానికులు పాలకులను నిలదీస్తున్నారు. వ్యవసాయం తరువాత అతి పెద్ద ఉపాధి రంగం చేనేతే అని చెప్పుకుంటూనే దానికి



కేటాయింపులు, సహాయాలు తగినంతగా లేవని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి."ఇలాంటి ఆకలి చావులు ఇక జరగకూడదు. అప్పం యాదమ్మ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలి. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక భరోసా పథకాలు వెంటనే అమలు చేయాలి. పాలకులు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి" అని డిమాండ్ చేశారు. అదే విధంగా యాదమ్మ పార్థివ దేహానికి చేనేత రాష్ట్ర నాయకులు గంజి మురళి పూలమాలలేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గట్టుప్పల్ మండలానికి చెందిన వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, అప్పం యాదమ్మ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం ( ఏబిపిఎస్ ) నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా నేతన్న యాత్ర చైర్మన్ !! ఏబీపీఎస్ పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివ శంకర్, పొలిటికల్ వింగ్ జనరల్ సెక్రటరీ డా. సమత, మహిళా విభాగం అధ్యక్షులు దుషాంతల, ప్రధాన కార్యదర్శి సునీత, హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల మాట్లాడుతూ –చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.గట్టుప్పల్, మండలానికి చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం.ఆప్టస్ బ్యాంక్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న అప్పం యాదమ్మతో పాటు ముగ్గురికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలి.అప్పుల బాధతో, ఆర్థిక ఇబ్బందులతో కూలిపోతున్న చేనేత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి."ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించాలి" అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాలి

*చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు నల్లగొండ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి విజయసేన్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.తెలంగాణ రాష్ట్రహైకోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్న విజయసేన్‌రెడ్డి ఇటీవల నల్లగొండజిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా బాధ్యతలు తీసుకొని శనివారం మొదటిసారి నల్లగొండ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ప్రాంత న్యాయవాదులు అందరూ కలిసి చండూరులో కోర్టుయొక్క ప్రాముఖ్యతను వివరించి,మంజూరు చేయవలసిందిగా కోరారు.అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు న్యాయవాదులు తెలియజేశారు.వినతి పత్రం అందజేసినవారిలో గుర్రం వెంకట్‌రెడ్డి,గిరి లింగయ్యగౌడ్,బొమ్మరబోయిన వెంకన్న,డోలే నర్సాజి,ఆవుల ప్రేమ్‌సుందర్,మామిడి ప్రమీల,గంజి వెంకటేశ్వర్లు,భువనగిరి రవి,బరిగల నగేష్,అయితగోని లాలయ్యగౌడ్,మోర ప్రవీణ్‌కుమార్,బొమ్మరబోయిన కిరణ్,దువ్వ గీత,ఏలే వెంకటేశ్వర్లు,బొబ్బల స్వామినాథ్,గండూరి వెంకటేశ్వర్లు,జాల సంపత్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుమారునికి నివాళులర్పించిన నాయకులు





*కొండమల్లేపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లిలో మాజీ ఎంపిటిసి చెరుపల్లి కైలాసం కుమారుడు గోపి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శనివారం వారి నివాసానికి చేరుకుని పార్టీవదేహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించినవారిలోకాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్,ఎస్సీ సెల్ నాయకులు వస్కుల బక్కలయ్య,కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఖైజర్‌ఖాన్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్‌యాదవ్,బొడిగె శంకర్‌గౌడ్, కోట్ల జగదీష్,బూడిద మల్లేష్,నజీన్ మౌలానా,సుఖ్యనాయక్,తోటపల్లి వెంకటయ్య, ఉన్నారు.

## విలేకరులకు సన్మానం

*కొండమల్లేపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండల పత్రికా విలేకరులను స్థానిక సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయ అర్చకులకమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పాల సదాశివశర్మ,పాల గణపతిశర్మలు శనివారం ఘనంగా సన్మానించారు. విలేకరుల సంఘం అధ్యక్షుడు మద్ద శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విలేకరుల పాత్ర కీలకమని అన్నారు.సమాజంలో జరిగే మంచి,చెడులను వెలికితీయడంతో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారని,ఈ క్రమంలో వారి బాధలు వర్ణనాతీతమని అన్నారు.ప్రస్తుత సమాజంలో విలేకరులంటే చులకనభావం ఏర్పడిందని అన్నారు.మండల పత్రిక విలేకరుల సేవలను గుర్తించి సన్మానం చేసిన ఆలయ పూజారి పాల శివయ్యశర్మను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీలీ లక్ష్మయ్య,బాస్కరశర్మ, విలేకరులు సయ్యద్‌పాష,బూడిద శ్రీనివాస్,బొమ్ము వెంకటరమణ,నంద్యాల వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి ముత్యాలు, చిలువేరు శ్రీధర్,షేక్ మొయినొద్దిన్ ,పెద్దిశెట్టి మహేందర్,చేపూరి కార్తీక్,గ్యార యాదగిరి,సతీష్,సైదులు,కొర్ర నాగరాజు,తోటపల్లి శ్రీను,ఖాదర్,వెంకటయ్య పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులసంఘం మండల అధ్యక్షుడుగా... సత్యనారాయణరావు

*చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ ఉద్యోగుల సంఘం చండూరు మండల అధ్యక్షుడుగా గోన సత్యనారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిదంగా ఆయన పూర్తి కమిటీని ప్రకటించారు. అసోసియేషన్ ఉపాధ్య క్షుడుగా గాలెంక జీవరత్నం,ప్రధాన కార్యదర్శిగా ఐటిపాముల రాజలింగం,కోశాధికారిగా పోలా జగతయ్య,ఉపాధ్యక్షులుగా జి.విష్ణుమూర్తి, ఎన్.శేఖర్,జాయింట్ కార్యదర్శిగా పెండ్యాల బాబురావు,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇ.శ్రీనివాసులు,ప్రచార కార్యదర్శిగా కె.నారాయణరెడ్డిలు ఎన్నికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో స్కూల్లో బతుకమ్మ సంబరాలు



*కొండమల్లేపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలును శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల పూలను సేకరించి,బతుకమ్మను పేర్చారు.వివిద వేషధారణలతో అందరినీ అలరించారు.దుర్గాదేవి అలంకరణ,వస్త్రధారణ,నృత్యంతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ పూలయొక్క విశిష్టతను వివరించారు.రకరకాల పూలను తాకడంద్వారా శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.బతుకమ్మ, దుర్గాదేవి,దసరా పండుగయొక్క ప్రాధాన్యతను,సత్యం,ధర్మం సాంప్రదాయాలపట్ల గౌరవం,విలువలను గురించి విద్యార్తులకు వివరించారు.ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.విద్యార్థుల్లో సాంస్కృతిక గర్వాన్ని పెంపొందించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా,బాలయ్య,యశ్వంత్, సుష్మ,శ్రీలత,నాగమణి,శైలజ,సువర్ణ,కళ్యాణి,విజయలక్ష్మి,నికిత,కీర్తి,చందన, ధనమ్మ,ధనలక్ష్మి, సరిత,ఎఫ్సిబా,అనంతలక్ష్మి,అంకిత, సుజాత,మాధవి, కావ్య,లలిత,శోభారాణి,సిహెచ్ శోభారాణి,సరస్వతి,స్వాతి,ఉమా మహేశ్వరి,పిఈటి సంధ్య,డాన్స్‌మాస్టర్ చిన్న,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

*చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్‌లోగల గాంధీజీ విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు గౌరీదేవికి పూలమాల వేసి పూజ చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింట్లో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, బంధాలను,అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు 9రోజుల పాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని,మహాలయ అమావాస్యనాడు ఎంగిలి పూల బతుకమ్మగా ప్రారంభమై చివరిరోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినిలు,మహిళా ఉపాద్యాయులు సాంప్రదాయ వస్త్రధారణలతో పూలతో అలంకరించుకుని ప్రత్యేక ఆకర్షణగా నలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు.సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

*చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*




చండూరు మున్సిపల్‌లోగల సన్‌షైన్ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు,ఉపాద్యాయులు అందరూ కలిసి సేకరించిన రకరకాల పువ్వులతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్యమ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న మాట్లాడుతూ తొమ్మిదిరోజులు 9రకాల నైవేద్యాలతో బతుకమ్మలను రకరకాల పువ్వులతో పేర్చి పండుగను తొమ్మిదిరోజులు నిర్వహిస్తారని తెలిపి,వాటియొక్క ప్రాముఖ్యతలను వివరించారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీలు నృత్య ప్రదర్శనద్వారా అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికాంత్,వినయ్, లతీఫ్,ఉపాద్యాయినీ,ఉపాద్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**





తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పూల పండగ బతుకమ్మ సంబురాలను చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాల, వెలిమినేడులోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల, ఉరుమడ్లలోని ప్రగతి, సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలల్లో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు రంగురంగుల తంగేడు, గునుగు, బంతి, గన్నేరు, మందార తదితర పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు ఒక్కచోట పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో విద్యార్థులు హోరెత్తించారు. విద్యార్థినిలందరూ ఒకచోట బతుకమ్మ పాటలకు దాండియా నృత్యాలు చేయడం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. తెలంగాణ పోరాటంలో బతుకమ్మ పండగ ఉద్యమానికి ఊపిరి ఇవ్వడంతో పాటు అందరినీ ఏకం చేసిందన్నారు. బతుకమ్మ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ బొడిగె రవీందర్, వలిగొండ శంకర్, పంతంగి నర్సింహా, కరస్పాండెంట్ గుత్తా మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సిలివేరు నరేష్, ఉమ్మెంతల ఉమాశంకర్, కోనేటి యాదగిరి, యాకారి యాదగిరి, బండ శేఖర్, జవాజి మమత, అన్నమల్ల ప్రవిత, ఎ. స్వరూప, వి. సంగీత, డి. సుజాత, ఆర్. స్రవంతి, ఏ. ఇందిర, టి. సుజాత, ఎస్. కవిత, బి. స్వాతి, జనార్దన్, శేఖర్, రఫీక్, హంసశ్రీ, నిర్మల, ధనలక్షి ్మ, నాగమణి, గాయత్రి, మోనిక, ఉష, శైలజ, సుష్మ, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాలల అభివృది

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 20



పాఠశాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు.

శనివారం తాటికల్లు ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణా యుతమైన నడవడిక అలవర్చుకోవడంలో ఉపాధ్యా యులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తున్నదని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగడానికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. ఈ తల్లిదండ్రుల సమావేశంలో 37 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య విద్యార్థుల తల్లిదండ్రులు ఏరుకొండ సైదులు, ఆకిటి సైదులు, ముచ్చబోతుల వెంకటమ్మ, కారింగు అలివేలు, కొరివి తిరుపతమ్మ, మేడ ఎల్లయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ చెరుకుపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 20



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లోని జెడ్ పిహెచ్ఎస్ చెరుకుపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జెల్లా రమేష్ బతుకమ్మ దసరా అందరూ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగెం వెంకటమోహన్ , భాస్కర్, శంకరయ్య, జయరాణి, సరిత, గారు, కవిరాజు గారు, రోమన్, రేవతి, సిఆర్పి మహేందర్, తదితరులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ



**చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ను గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పూల జాతరలో విద్యార్థినులు వివిధ రకాల తెలంగాణ సాంప్రదాయ దుస్తులతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాందీపనిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కట్టంగూర్, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త,



మండలకేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగులపూలతో బతుకమ్మలను పేర్చి, విద్యార్థినిలు, ఉపాధ్యాయురాలు బతుకమ్మను ఆడారు. ఈకార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పోగుల రాములుగౌడ్, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకటప్రసాద్, శంకర్, రేణుక, పద్మ, ఆకాంక్ష, శిరీష, విజయలక్షి ్మ, శ్రీలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ఎంతో అవసరం.

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 20**



నార్కట్పల్లి మండలం.నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గోవర్ధన చారి పదవి విరమణ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఎంతో అవసరం ఉందని అన్నారు.అందరు సహకరించాలని స్వచ్ఛందంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలని తల్లిదండ్రులు చేర్చాలని తెలిపారు.పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పి ఆర్ టి యు జిల్లా సంఘము నాయకులు బాసిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంఎన్ఓ.వెంకటేశం. పి ఆర్ టి యు. మండల నాయకులు. ఏనుగు శ్రీనివాస్ రెడ్డి. సామ రామచంద్రారెడ్డి ప్రధానోపాధ్యారాలు నీరజ స్కూలు యాజమాన్యం మరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నకిరేకల్ మండలానికి ఫ్రీ ప్రైమరీ తరగతులకు నాలుగు గ్రామాలకు మంజూరు

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 20

మర్రూర్ ,చందుపట్ల, కడపర్తి, కందిమల్ల వారి గూడెం, పైన తెలుపబడిన నాలుగు గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ కొరకు ఒక గది కేటాయించబడింది, నూతనంగా ఒక టీచర్ను ఒక ఆయాను కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు, వచ్చే విద్యా సంవత్సరం ఒకటవ తరగతి అర్హత గల వారిని అందులో అడ్మిషన్ చేసుకుంటాము. నాలుగు సంవత్సరాల పైబడిన వారు విద్యార్థులు టీచర్ పోస్ట్ కొరకు ఇంటర్ పాస్ అయి ఉండాలి. జీతం 8000 రూపాయలు ఉంటుంది. ఆయా పోస్ట్ కొరకు మినిమం ఎన్నో తరగతి పాస్ అయి ఉండాలి. జీతం 6000 రూపాయలు ఉంటుంది. అదే గ్రామానికి చెందిన మహిళ మాత్రమే అవకాశం ఉంటుంది. అక్కడ అర్హత గల వారు లేకపోతే పక్క గ్రామానికి చెందిన వాళ్ళు తీసుకునే అవకాశం ఉంటుంది. 44 సంవత్సరాల మధ్య గల వారు అర్హులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయసు సడలింపు ఉంటుంది. ఆసక్తి గలవారు 22/ 9/2025 సాయంత్రం 5 గంటల వరకు ఎంఈఓ కార్యాలయంలో నకరేకల్ నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరనైనది. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఇట్లు మండల విద్యాధికారి నాగయ్య.

## అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు

టీపీపీఆర్పీఏ జిల్లా గౌరవాధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (టీపీపీఆర్పీఏ) నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుకుడాల గోవర్ధన్ అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేయడంతో ప్రధానోపాధ్యాయురాలు బడుగు అరుణ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో శనివారం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి గోవర్ధన్తో పాటు ఆసంఘం జిల్లా నాయకుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి హాజరై సుధాకర్ రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అంకితభావంతో తాను పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సమానమైన, నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతుందన్నారు. ఉద్యోగ విరమణ అయిన మరుసటిరోజే తాత్కాలిక ఉపాధ్యాయులను లేదా విద్యావాలంటీర్లను నియమిస్తే ప్రతి పాఠశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తాయని తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరము రిటైర్ అయిన అనేక మంది బిల్లులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. జిల్లా నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలాల అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. రజిత, జి. ఉజ్వల, పారిజాత, ఎ. మహేశ్వరి, బి. మహేశ్వరి పాల్గొన్నారు.

# బిఆర్ఏఓయూలో అడ్మిషన్‌లకు అపూర్వ స్పందన ..

ఈనెల 26వరకు మరోసారి గడువు పెంపు ..

గతంకంటే ఉమ్మడి నల్లగొండలో పెరిగిన అడ్మిషన్ లుజాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్



**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 20 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో చేరేందుకు విద్యార్థుల నుంచి అపూర్వమైన స్పందన వస్తుందని వారి కోరిక మేరకు మరోసారి అడ్మిషన్ల ప్రక్రియ గడువు ఈ నెల 26 కు పెంచడం జరిగిందని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపారు. నల్లగొండ లోని యూనివర్సిటీ రీజినల్ సెంటర్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించిని ఉన్నత విద్యను కేవలం బిఆర్ఓయు లో బిఏ, బికాం, బిఎస్ సి, ఎంఏ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ గంటా చక్రపాణి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎన్నో వినూత్న కోర్సుల రూపకల్పన చేసి, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా చదువుకుంటూ ఉద్యోగం చేసుకునే విధంగా, ఉద్యోగాలు చేసుకుంటూ చదువుకునే విధంగా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టైఫండ్ ఆధారిత విద్యా కార్యక్రమం (స్టైప్) ద్వారా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అప్రెంటిస్షిప్ ల చదువుతోపాటు, గ్రామీణ గిరిజన విద్యార్థులకు స్వల్పకాలిక వృత్తి విద్యా కోర్సులను కూడా స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ ద్వారా ప్రతి సంవత్సరం 5000 మంది గ్రామీణ గిరిజన విద్యార్థులకు ఈ కోర్సులను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. అంతేకాకుండా, తెలంగాణలో గోండు, కోయ, చెంచు ఆదివాసులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు.ఇంటర్మీడియట్, రెండు సంవత్సరాలు ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10+2 కోర్సు చదివిన వాళ్ళు పాలిటెక్నిక్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకొని మీరు ఎంచుకున్న స్టడీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకున్న తరువాత ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు. బిఏ, బికాం, బీఎస్సీ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిషన్ ప్రక్రియలో ప్రతి సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గణనీయంగా అడ్మిషన్లు పెరగడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు అర్హులైన విద్యార్థుల నుండి మరిన్ని అడ్మిషన్లు వచ్చేలా కౌన్సిలర్లు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల దూరవిద్య కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్, కౌన్సిలర్లు పున్న అంజయ్య, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## చండీగఢ్ తరలివెల్లిన సిపిఐ జిల్లా నేతలు

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 20 :**



ఈ నెల 21 నుండి 25 వరకు చండీగఢ్ జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లా నుండి ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్.. లు రైల్లో హైదరాబాద్ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జాతీయ మాసభలకు దేశంలో నుండి ఎంపికైన ప్రతినిధులతో పాటు ప్రపంచం దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీకి చెందిన నాయకులు జాతీయ మహాసభ లకు రావడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ జాతీయ మాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చండీగఢ్ లో జరగబోతున్నాయని దేశంలో పార్టీ బలం బలోపేతం తోపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగా వ్యతిరేక విధానాలు పై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణీ



**పెద్ద అడిశర్లపల్లి, 20 సెప్టెంబర్ ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం పోషణ మాసం కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణి అన్నారు. శనివారం నాడు మండలంలోని అంగడిపేట గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు వారికి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహణకు శ్రీకారం చుట్టిందని. ఏటా ఏటా నెల రోజుల పాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది పోషణ మాసాన్ని విజయవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార సందేశాన్ని ప్రతీ ఇంటికి పంప నున్నారు. అందుకు సంబంధించి నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గర్భిణీలు, బాలింతలు, తల్లులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఖతీజా,ఎసిడిపిఓ శాంతి, సూపర్వైజర్ రజిత, టీచర్స్ విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో పలు పెట్రోల్ బంకులలో ఆకస్మిక తనిఖీలు

పౌరసరఫరాల శాఖ ఇన్ఫోసిమెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంక్ ల్లో మౌలిక సదుపాయాలు లేకపోతే నిర్వాహకులపై కేసుల నమోదు చేస్తామనివారు బంకు యాజమాన్యాలను హెచ్చరించిన పౌర సరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు.ప్రతి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రభుత్వానికి సంబంధించిన నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.ఫిల్లింగ్ స్టేషన్లలో వినియోగ దారులకు సరియైన సదుపాయాలు, త్రాగునీరు, గాలి నింపే యంత్రాలు అందు బాటులో ఉంచాలని ఫీలింగ్ స్టేషన్ యాజమాన్యాలకు సూచించారు. వినియోగదారులకు అసౌకర్యాలు కలిగిస్తే ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు ఎటువంటి ఆటంకాలు, సమస్యలు కలిగిన పౌరసరఫర శాఖ కు సంప్రదించాలని అన్నారు. వారి వెంట సయ్యద్ ముబీన్ తదితరులు ఉన్నారు.

## బీఎస్ ఎన్ ఎల్ అద్భుతమైన ఆఫర్లు

299కే ఇంటర్నెట్, టీవీ చానెళ్లు ఉచిత కాల్స్



**చింతపల్లి సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బీ ఎస్ ఎన్ ఎల్ నుండి ఇంటర్నెట్,టీవీ వినియోగ దారులకు అతి తక్కువ ధరలో ఆకర్షణీయమైన ఫైబర్ ప్లాన్స్ విడుదల చేసిందని బిఎస్ఎన్ఎల్ దేవరకొండ సబ్ డివిజనల్ ఇంజనీర్ పిన్నంశెట్టి శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ భారత్ లో భాగంగా, వినియోగదారులకు ఇంటర్నెట్, టీవీ చానెల్స్,ల్యాండ్ లైన్ ఫోన్ ను కేవలం నెలకు 299 కే అందచేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో 460 టీవీ చానెళ్లు, తెలుగు టీవీ చానెళ్లు, 20ఎంబి పి ఎస్ ఇంటర్నెట్ 500జీబీ డేటా,ఉచిత అన్లిమిటెడ్ కాల్స్ కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు 9 ఓటి టి లు కల మరొక ప్లాన్ 399 కే అందుబాటులో ఉందని తెలిపారు. బీఎస్ ఎన్ ఎల్ కనెక్షన్ పూర్తిగా సురక్షి త మైనదని పేర్కొంటూ, 6 నెలలు,వార్షిక ప్లాన్స్ కూడా అవసరాలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దేవరకొండ సబ్ డివిజన్ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఓ ఎల్ టీ లు ఏర్పాటు చేశామని, గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ ఎన్ ఎల్ ఫ్రాంచైజీ కోసం లోకల్ కేబుల్ ఆపరేటర్లు తమను సంప్రదించవచ్చని తెలిపారు. తక్కువ ధరకే అన్ని సౌకర్యాలు కలిపి వున్న బీఎస్ ఎన్ ఎల్ కనెక్షన్స్ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,మరిన్ని వివరాలకు దగ్గర లో ఉన్న బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ 1800 4444 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలే రైతులకు నిజమైన నేస్తం

విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన డాక్టర్ మేకల శంకర్



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** నల్గొండ మండలంలోని పలు గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకూ పంపిణీ చేసిన విత్తనాల కెఎన్ఎం 1638, ఎంటిజి 385 విత్తనోత్పత్తి క్షేత్రాలను వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మేకల శంకర్ పరిశీలించారు. శనివారం మండలంలోని ఖాజీ రామారం గ్రామంలోని వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షానికి వరి పైరులో చీడపీడల నివారణ చర్యల గురించి అవగాహన రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్, ముత్తినేని వాసు, రైతులు బొడ్డుపల్లి రవి, చింత రవి, బుడిగ రవి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గాదేవి కరపత్రికను ఆవిష్కరించిన వేముల

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 20** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణం లో ఈ నెల 22 నుండి నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయం నందు నిర్వహించనున్న కనకదుర్గాదేవి 26వ శరన్నవరాత్రుల మహోత్సవ ఆహ్వాన కరపత్రిక ను ఆవిష్కరించిన.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పొన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్తాబైన పోచమ్మ, ఈదమ్మ తల్లి ఆలయాలు

**22 నుండి 28 తేదీ వరకు ఉత్సవాలు**

*బీబీనగర్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, ఈదమ్మ ఆలయాల్లో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. ఈనెల 22వ తేదీ నుండి 28 తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జిల్కపల్లి అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ పాండాల రమేష్ గౌడ్ లు తెలిపారు. 22వ తేదీ సోమవారం గణపతి పూజ పుణ్య వచన హారతి తో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23వ తేదీ మంగళవారం యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, అంకురార్పణం, అఖండ నవగ్రహ వాస్తు యోగిని, క్షేత్రపాలక సరస్వతి భద్రమండప స్థాపన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, హారతి, స్థాపిత దేవత హవనము, అమ్మ వాళ్లకు ప్రతిమ శోధనము, శతీదియుక్త జలాధివాసనము. 24వ తేదీ బుధవారం స్థాపిత దేవతార్చన కీల శక్తి, ప్రాణ శక్తిని, మంత్ర మాల పారాయణం, మూల మంత్ర తర్పణ, షయ్యా నివాసము. 25వ తేదీ స్వాతి నక్షత్ర యుక్త ఉచిత లగ్న యందున యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట అమ్మవారి విశ్వరూప సందర్శనం, బలిహరణ, పోచమ్మ అమ్మవారి శాంతి కళ్యాణం. 26న పోచమ్మ తల్లి ఈదమ్మ తల్లి దేవిని దర్శించుకోవడం, అన్నదాన కార్యక్రమాలు



నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేదీ శనివారం గ్రామ పొలిమేరలో గ్రామ దేవతలకు బైండ్ల వారిచే బలి ప్రధానము కార్యక్రమం నిర్వహించనున్నట్లు పురోహితులు మాదుగుల శ్రీనివాస్ శర్మ చెప్పారు. 28వ తేదీ ఆదివారం పోచమ్మ తల్లి, ఈదమ్మ తల్లి దేవళ్లకు బోనాలు సమర్పించబడును. రాత్రి 10 గంటలకు పోచమ్మ తల్లి బాగోతం కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి కాటమ్ జంగయ్య యాదవ్, ప్రచార శాఖ దోసపాటి శ్రీనివాస్, కార్యదర్శి సుర్వి బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు మన్నే రాజేందర్, కాటన్ మైసయ్య యాదవ్, కొత్త యాదయ్య, గంట లక్ష్మారెడ్డి, పాండాల భాస్కర్, అమన గంటి వెంకటేష్, సుర్వి మహిపాల్ రెడ్డి పన్నీరు రాజు గండు శ్రీశైలం యాదవ్ రాగిరు బాలరాజు గౌడ్ పాండాల శ్రీనివాస్ గౌడ్, కరిశాక నవీన్ కుమార్ గౌడ్, గంటా రాజిరెడ్డి, గోరుకంటి నరేష్, దర్శనం గణేష్, గోరు కంటి వినోద్, జిల్కపల్లి శ్రీను, మన్నె మల్లేష్, మూటపురం రాజు, మంద బాలస్వామి, మంద మహేందర్ ఉన్నారు.

# పింఛన్ లు వెంటనే మంజూరు చేయాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వికలాంగుల సాధన సమితి గ్రామ శాఖ అధ్యక్షులు గోస్కొండ మహేష్ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులతో పాటు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఇటుకల దేవేందర్, మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు, మండల ఇంచార్జ్ గోస్కొండ లాలయ్య, బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పొట్ట మహేష్, ఒగ్గు నాగరాజు, పొట్ట రాజు, స్వామి, పాశం జంగయ్య, ఊట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో వికలాంగుల హక్కుల సాధన




సమితి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రామ్ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మాదిగ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్, మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు, నాయకులు గోస్కొండ లాలయ్య, దూసరి కొండల్ గౌడ్, మద్దూరి నవీన్, కొండోజు శ్రీకాంత్ చారి, కడెం బాల మల్లేష్, బూడిద రాజేష్, పెంట బోయిన నరసింహ్మా, గుండ్ల సత్తయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

**ఎస్ రమ సిఐటియు శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్**



*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):*

పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ యస్ రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శ్రామిక మహిళ జిల్లా సదస్సు ఆర్ పి ల యూనియన్ జిల్లా కార్యదర్శి రామసాని వసంత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన యస్ రమ మాట్లాడుతూ శ్రామిక మహిళలు పనిచేస్తున్న అనేక రంగాలలో, ప్రదేశాలలో కనీస సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించడం లేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు జరిగితే కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. మహిళలు ఐకమత్యంతో పని చేయాలని, అన్యాయం జరిగితే హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సు లో దిగిగే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గ్రామ పంచాయతీ యూనియన్ మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ, రిసోర్స్ పర్సన్స్(ఆర్ పి ) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసాని వసంత, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కుసుమ కళ్యాణి , నాయకురాలు పరమేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వైద్య, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*

:భువనగిరి పట్టణ పరిధిలోని హనుమాన్ వాడ బస్తీ దావకాన లో శనివారం "స్వస్తి వైద్య అధికారిని శిల్పినారి, స్వ శక్తి పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు బస్తీ దవఖానాలు అందించే వైద్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు (హై బీపీ), మధు మేహం (షుగర్), ఒరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు. క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం, సికెల్ సెల్ డిసీజ్ కార్డులు, జారీ, కౌన్సెలింగ్ అందించడం జరుగుతుందని అన్నారు. గైనకాలజీ, నేత్ర, ఈ ఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్, సర్జన్ మొదలైన వైద్యులు, శిబిరాల్లో పరీక్షల నిర్వహించడం పట్ల యువత, మహిళలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్సులైన అమ్మాయిలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా, అర్చిత. డాఖి మణికంఠ, డా స్వప్న, డా వినిత్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ బి రాజేశ్వరి, ఏఎన్ఎం మంజుల, దుర్గ లావణ్య, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు



*గుండాల, సెప్టెంబర్ 20:(ప్రభాతవార్త)*

అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు తల్లితండ్రుల సమావేశంలో భాగంగా జరిగిన ఈ వేడుకలో బతుకమ్మ, దసరా సంబరాలు అంబరాన్ని తాకేలా జరిగాయి. ఈ సందర్భంగా దసరా సెలవుల్లో తల్లితండ్రులు తమ పిల్లలకు రోజువారీ బతుకమ్మ ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించాలని నిర్ణయించారు. అలాగే తాము చిన్నతనంలో గడిపిన మధుర స్మృతులను పిల్లలతో పంచుకోవాలని, ప్రకృతి స్వేచ్ఛ వాతావరణంలో దసరా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బీసు మానస, ప్రధానోపాధ్యాయులు ఎలుగు లింగయ్య, ఉపాధ్యాయులు మాదరబోయిన నవ్య, బీర్ల శివకుమార్, తల్లితండ్రులు కరుణ, సునీత, వెంకన్న, లక్ష్మీ, నరసింహ, శ్రీహరి పాల్గొన్నారు.




# హిందూ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*రామన్నపేట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం అయిన బతుకమ్మ పర్వదినం సందర్భంగా విద్యార్థులు ఆకర్షణీయంగా ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ప్రకటించగా, స్థానిక మండల విద్యాధికారి గవ్వ జ్యోతి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు జి సుజనా కుమారి (జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల) రామన్నపేట, ఎం.డి నజీబ్, సి.హెచ్ సతీష్ కుమార్, లైన్స్ క్లబ్ సభ్యులు బొడ్డు వెంకటేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, సిహెచ్ సతీష్ కుమార్, లింగస్వామి, కళ్యాణి, శ్వేత, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికి ప్రతీక అయిన స్త్రీని గౌరవించాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*



ప్రకృతికి ప్రతీక అయిన స్త్రీని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని, అంతేకాకుండా ప్రకృతిని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రపంచంలో ఎక్కడా కనివిని రీతిలో జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు అనంతరం విద్యార్థినిలు బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికార విభాగం కన్వీనర్ డాక్టర్ జి .సునీత, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు ఎం అనిత, టి శ్రీనివాస్ ,కళాశాల పాలనాధికారి జి కరుణాకర్, అధ్యాపకులు ఆర్. రత్న మంజుల, డాక్టర్ లక్ష్మీ ,నీలిమ, డాక్టర్ సి.హెచ్ వెంకటేష్ గౌడ్, డాక్టర్ డి.కిషన్ ,డాక్టర్ బి. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్రావు, బాలరాజు, అమరేందర్, ఆంజనేయులు, నరేష్, రాధిక, రవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యకరమైన జీవితం గడపాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*



:మహిళలు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎయిమ్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ జాన్ మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎయిమ్స్ హౌస్ కీపింగ్ మహిళా సిబ్బందికి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహం తెం శాంతా సింగ్ సూచన మేరకు యోగ శిక్షకురాలు నీరజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన మహిళ సాధికారత కలిగిన కుటుంబానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ గోవిందరావు, అదనపు నోడల్ అధికారి వందన వైద్యులు సాయిలు, వసంత, అనూష పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ:

- విజేతకళాశాల, అభ్యాస్‌టెక్నోల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త





ప్రకృతిని పూజించే తెలంగాణ సాంప్రదాయ గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.స్థానికహౌసింగ్‌బోర్డులోని శ్రీసాయి టెక్నోస్కూల్‌లో కరస్పాండెంట్, ప్రిన్సిపల్ కందాల శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో బతుకమ్మసంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వసంత, సత్యావతి, వరలక్ష్మి, విజయలక్ష్మి, అనూష, మాధవి,సౌమ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### అభ్యాస్‌టెక్నో పాఠశాలలో...

తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను మిర్యాలగూడపట్టణంలోని అభ్యాస్‌టెక్నో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ వంగాలనిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకమ్మను రాష్ట్ర





పండుగగా గౌరవాన్ని ఇచ్చారని,అటువంటి మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగను గురించి ప్రతి ఒక్కరుతెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అప్పల పాండురంగా, ప్రిన్సిపల్ స్వప్నరెడ్డి, ఇంచార్జిలు నర్సింహారెడ్డి, రవికుమార్, నందిని, ఉపాధ్యాయులు సరిత, సనా, అజీజా, మీనా, స్వాతి,పుష్పలత, గీత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### విజేత కళాశాలలో..

తెలంగాణ ఆడబిడ్డల మనసు పండుగ బతుకమ్మ అని ప్రిన్సిపల్ తెల్ల ధనుంజయ అన్నారు. శనివారం పట్టణంలోని విజేత డిగ్రీకళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తరతరాల తెలంగాణజీవన ప్రతిబింబం బతుకమ్మ..తంగెడు, గునుగు పూల కవాతుతో మహిళలంతా పూల చుట్టూ చేరి బంధాలుఅనుబంధాలను ఆటపాటలుగా జరుపుకునే మనసు పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమేధ పారామెడికల్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మధు, చారి, యాదయ్య, ప్రభాకర్,రాజారాం, జ్యోతి, సైదమ్మ, రమేష్, వీరయ్య, గురుస్వామి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(హెడ్‌డబ్ల్యు)లో శనివారం

### బతుకమ్మ..బతుకమ్మ

ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాఠశాల విద్యార్థులు,ప్రధానోపాధ్యాయురాలుమౌనిక,ఉపాధ్యాయురాలునసమున్నీసాబేగం, శారద, అమ్మ అదర్శ కమిటి సభ్యులు, గ్రామ స్తులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.




# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

మాడుగులపల్లి, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త



తెలంగాణ ఆడపడచుల పండుగ,సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం మన బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు,తొమ్మిది తీర్ల జరుపుకునే బతుకమ్మ పండుగను,తొలిరోజు జరుపుకునే ఎంగిలి బతుకమ్మ ను,మండల వ్యాప్తంగా ఉన్న, చర్ల గూడెం,భీమన పల్లి, ఆగామోత్కూర్,గజాలపురం ,గండ్రవాని గూడెం,కుక్కడం ఇందుగుల, ఆగామోత్కూర్ గౌతమి పాఠశాల విద్యార్థులు బతుకమ్మ పండుగ ప్రాముఖ్య తను,తెలుసుకొని,ఘనంగా పాఠశాల విద్యార్థుల తో కలిసి సంబురాలను జరుపుకున్నారు.

## చిరుమర్తి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం



మాడుగులపల్లి, సెప్టెంబర్ 20(ప్రభాత వార్త

పోషణ మాసం కార్యక్రమం లో, ప్రాముఖ్యత కలిగిన గర్భిణీలు ,బాలింతలు, కిషోర బాలికలకు ఆహారపు విషయంలో జాగ్రత్త లపై, అవగాహనా కల్పించిన అంగన్వాడీ సూపర్ వైజర్ నాగమణి, వారి వెంట అంగన్వాడీ టీచర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి,ఆశా,వనజ, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

పరిశుభ్రత పాటించని పలు హోటళ్ల సీజ్.

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారుల బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్ ల లో ఆహార పదార్థాలను తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, వంటగది తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడంతో పాటు అనుమతులు, ఆస్తి పన్ను లు లేకుండా నిర్వహిస్తున్న పలు హోటళ్లను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. అదే విధంగా కొన్నింటికి ఆస్తి పన్ను బకాయి లతో పాటు రెసిడెన్షియల్ ప్రాపర్టీ వాణిజ్య ప్రయోజనాలకు అవసరమైన అనుమతులు లేకుండా వినియోగిస్తున్నారని అధికారులు గుర్తించారు. కొన్ని హోటల్లో అపరిశుభ్రత వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని, అందుకు వినియోగించే ముడి సరుకుల్లో నాణ్యత లోపించిన విషయాన్ని గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పలు రెస్టారెంట్లు, ఫ్యామిలీ దాబాలు,



బిర్యానీ హబ్, ఫిల్టర్ కాఫీ సెంటర్లపై జరిమానాలు విధించినట్లు తెలిపారు. స్థానిక మల్టీప్లెక్స్ థియేటర్ ను తనిఖీ చేసి ఆస్తి పన్ను, వృత్తి లైసెన్సు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించటం తోపాటు అనధికారిక నిర్మాణాలు, నిబంధనలో ఉల్లంఘించిన వ్యాపార సంస్థలపై కొరడా ఝు లిపించి వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ అధికారి జ్ఞానేశ్వరి, టిపిఓ అంజయ్య, అధికారుల శంకర్, సాంబయ్య, శ్వేతారెడ్డి తదితరులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో గల భారత ఆహార సంస్థ విద్యుత్ ఉపకేంద్రం నుంచి పారిశ్రామిక వాడ ఫీడర్ కింద లైన్ పనులు జరుగుతున్నందున ఎంఆర్‌ఐ మిల్లు పరిసర ప్రాంతాల్లోని అన్ని మిల్లులకు ఈనెల 21న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ విద్యుత్ ఏఈ నాగేళ్ల రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేస్తూ విద్యుత్ ఉప కేంద్రం 33/11 కేవీ ఫీడర్ పరిధిలోని అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు చేస్తున్న పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న మరమ్మతుల పనులలో పాల్గొనే విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.

# లాడ్జి ఏర్పాటును అడ్డుకోవాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పట్టణం లోని రెడ్డి కాలనీలో ముజ్జా రామక్రిష్ణ అనే భవన యజమాని తన నివాస గృహాన్ని కమర్షియల్ సంస్థలకు అద్దెకు ఇవ్వడమే కాకుండా లాడ్జిగా ఆధునికరిస్తున్నాడని స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు స్థానికులు అంకతి సత్యం, లక్ష్మయ్య, రమేష్ లు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 ఫీట్ల రోడ్డు లో పార్కింగ్ సౌకర్యం లేకుండా బ్యాంకులు, లాడ్జి నిర్వహణకు అద్దెకు ఇవ్వడం ద్వారా సమీప నివాస గృహల వారు రాకపోకలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి నివాస భవనాన్ని కమర్షియల్ సంస్థలకు వినియోగించకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

# గోట్ ఫామ్ ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

మాడుగులపల్లి, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త



జాతీయ పశు సంవర్ధక మిషన్ ఆధ్వర్యంలో, ఇందుగుల గ్రామంలో, 202223, 202324 సంవత్సర కాలంలో మూల ధన సబ్సిడీ పై, మొదటి విడత విడుదలైన నిధులు, అసంపూర్తి నిధులపై సమగ్ర స్థాయిలో మండల పశువైద్యాధికారి వినయ్ కుమార్, మండల తహసీల్దార్ సరోజపావనీలతో కలిసి పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు. అయన వెంట పాములపాడు పశు వైద్యాధికారి విక్రమ్ రెడ్డి, ఫామ్ నిర్వాహకులుతదితరులున్నారు.

# ఖో ఖో విభాగం లో ప్రథమ బహుమతి

మాడుగులపల్లి, సెప్టెంబర్ 20(ప్రభాత వార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) అండర్ 14,17 విభాగంలో, ఖో ఖో లో బాలికలు ప్రథమ బహుమతి , అండర్ 14విభాగం లో బాలురు ద్వితీయ బహుమతులను, నియోజకవర్గం స్థాయిలో గెలుపొం దినట్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పని సంజీవయ్య, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ రెడ్డిలు సీనియర్ ఉపాధ్యాయులు కార్లోస్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు,అభినందించారు.



# 20 నెలలైనా ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోరా

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్నా ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోరా అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్ కుమార్ ప్రశ్నించారు. ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం శనివారం మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం




ఎన్నికల హామీలో భాగంగా వికలాంగులకు రూ 4 వేలు పెన్షన్ నుండి రూ 6 వేలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్దారులకు రూ 2 లు నుండి 4 వేలు ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్ పెంచాలని విహెచ్పిఎస్, సిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకులు గజగంటి రాము చేయూత పింఛన్దారులు ఎడవల్లి బజారు, చిలక సైదులు, కొత్తపల్లి రాములు, సైదులు, కందుల సైదులు, సాయిలు, అంజమ్మ, భుచ్చాలు, కలమ్మ, పిచ్చమ్మ లు పాల్గొన్నారు.




## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త :*



హుజూర్ నగర్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బంది నివసించే నివాస గృహాల పరిసరాలలో కంప చెట్లు పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం మొత్తం పూర్తిగా తొలగించారు. అలాగే 14 వ వార్డు లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారం తొలగించారు అంతేకాకుండా కోదాడ రహదారిలో మాధవరాయి ని గూడెం గ్రామ స్టేజ్ వద్ద మెయిన్ రోడ్ పక్కన ఉన్న చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలు కంప చెట్లు పూర్తి గా తొలగించి బ్లీచింగ్ పౌడ ర్ చల్లారు. కార్యక్రమంలో భాగంగా తొలగించిన చెత్త ను మొత్తం డంప్ యార్డుకు పంపించారు. ఈ కార్యక్రమ ములో శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్, ఎస్సై బండి మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది, కొలపూడి యోహా ను, స్థానికులు జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు

## పీఎం నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త :*



భారతీయ జనతా పార్టీ (బిజెపి) పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా పట్ట ణంలోని ఏరియా ప్రభుత్వాసు పత్రిలో రక్తదాన శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పలువురు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘచాలక్ అంకతి అప్పయ్య, నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య ఉమా మహేశ్వరరావు, జనిగల శ్రీనివాస్, దుండిగల ఎల్లయ్య, మైలారిశెట్టి నాగేశ్వరరావు, వంగ వీటి శ్రీనివాస్, జల్ల జనార్ధన్, చిలుకూరి శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీనివాస్, కల్లూరి నితిన్, హాస్పి టల్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో పలు విద్యాసంస్థల్లో దసరా సెలవుల సందర్భంగా ముందస్తు బతుక మ్మ సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఎం డి ఆర్, పెరల్ ఇన్ఫినిటీ, గురుకులం పాఠశాల ల్లో ముందస్తుగా విజయదశమి పండుగను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలు నిర్వహిం చారు. ఈ విద్యాసంస్థల్లో శని వారం మహిళా టీచర్లు అధ్యా పకులు విద్యార్థినిలు రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి, అలంకరించి ఆడి పాడి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ సోమపంగు రామారావు, ఎండి ఆర్ హైస్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సి పాల్ నలబోలు భూపాల్ రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, పెరల్ ఇన్ఫినిటీ పాఠశాల ప్రిన్సిపల్ ఎండి మురుగన్, డిసి ప్రకాష్, గురుకులం పాఠశాల ప్రిన్సి పల్ ప్రియాంక, డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ఎస్ అధికారులు ఎస్ బాల రాజు, బి నాగార్జున అధ్యాపకు లు ప్రియాంక, బి శ్రీనివాస్, డాక్టర్ నగేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## గుడ్డుతో సంపూర్ణ ఆరోగ్యం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



కోడిగుడ్డును రోజూ తింటే సమతుల్య ఆహారంతో పాటు శరీరానికి అధిక ప్రోటీన్ లభిస్తాయని ప్రభుత్వ ఉపాధ్యాయులు పొన్నం రవి సూచించారు. మండలంలో కందుల వారిగూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు కలిగించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ తగ్గించుకోవాలని సూపర్వైజర్ ఎన్ .రాజ్యలక్ష్మి సూచించారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా బంగారమ్మ తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలపాలెం మండల ఎస్టీయు నూతన కమిటీ ఎన్నిక

*చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 20:*





ఎస్టీయు రాష్ట్రోపాధ్యాయ సంఘం చింతలపాలెం మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మండల అధ్యక్షుడుగా సాధే సురేష్, మండల ప్రధాన కార్యదర్శిగా మైలారిశెట్టి వీరేంద్రలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ డిఏ, పిఆర్సీ లను ప్రకటించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గౌరవ అధ్యక్షులుగా మద్దూరి వెంకటరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మంచికంటి కళావతి, జిల్లా కౌన్సిలర్లుగా వెంకట రమణ, నాగేశ్వరరావులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమ పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు ఒరుగంటి నాగేశ్వరావు, ఎన్నికల అధికారిగా వి. నాగేశ్వరరావు లు వ్యవహరించారు.

## 22 నుండి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*





నేరేడుచర్ల లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవ రాత్రుల మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు శనివారం తెలిపారు, నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రతిరోజు వివిధ శక్తి స్వరూప అలంకరణ చేయనున్నట్లు తెలిపారు, ఈ21న ఆదివారం సాయంత్రం ఎంగిలి పువ్వు బతుకమ్మ,29 నా మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణ, 29 న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2 న అమ్మవారికి విజయదశమి సందర్భంగా వడిబియ్యం, సాయంత్రం శమీ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు

## వికలాంగులకు పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇవ్వాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త :*




తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ 4 వేల పెన్షన్ ను పెంచి రూ 6 వేలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పిఎస్ ) హు జూర్ నగర్, మఠంపల్లి మండ లాల అధ్యక్షులు ఇందిరాల పిచ్చ య్య, మేరుగ. మట్టపల్లి లు అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు వితంతు మహిళలు వృద్ధులు, వికలాంగులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్ని కలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే వికలాంగులకు రూ 6 వేలు వృద్ధులకు, వితంతువులకు రూ 4 వేలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 22నెలలు గడిచిన పెన్షన్ల పెంపు హామీ ఇంతవరకు నెరవేరలేద న్నారు. ఈ ధర్నా కార్యక్రమం లో వీ హెచ్ పి ఎస్ నాయకులు కాలం శ్రీనివాసరావు, పుల్లయ్య, ఇసాక్, రూపారాణి, వీరలక్ష్మి ్మ, ప్రశాంతి, తారాభీ, ఎం శ్రీను, శీలం శ్రీను, నాగచారి అనిల్, అలవాల శివ, నాయ కులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్న సహకార సంఘం నూతన చైర్మన్ గా శ్రీను

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవా*



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార సంఘం అధికారి పద్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ శ్రీకాంత్ బాధ్యతారా హిత్యంగా వ్యవహరిస్తూ సంఘానికి సంబంధించిన నగదు మొత్తాలను సొంతానికి వాడుకుంటూ చెల్లించక పోవడంతో పాటు జిల్లా అధికారుల నోటీసులకు సైతం స్పందించకపోవడంతో సస్పెన్షన్ వేటుకు గురైనట్లు ఆ సంఘం సీఈవో వెంకన్న తెలిపారు. ఆయనతో పాటు మరో డైరెక్టర్ వల్లంశెట్ల నారాయణ డిఫాల్టర్ గా తేలడంతో ఆయనను కూడా సస్పెండ్ చేసినట్లు వివరించారు. సస్పెండ్ కు గురైన శ్రీకాంత్ స్థానంలో వైస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న సిద్ధపంగ శ్రీను కు చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు.

## సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలి



*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని పరిరక్షి ంచాలని అంజలి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ అలకాస్ సైదిరెడ్డి అన్నారు. శనివారం ఆయన బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ప్రకృతిలో పూసే పువ్వులతో నిర్వహించడం ఆ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ వద్ద పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరం పాట పాట నిర్వహించి బతుకమ్మ స్థానిక జాన్ పహాడ్ మేజర్ కలల్లో వదిలిపెట్టారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# రేపటి నుండి యాదగిరి కొండపైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు

- ముస్తాబైన శివాలయ ప్రాంగణం
- 26న,లక్షకుంకుమార్చనలు 29న, చండీహవనము

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్20,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ శివాలయం పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి వచ్చే నెల అక్టోబర్ రెండవ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.అందుకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలను పంపిణీ చేసిన సందర్భంగా వివరాలు చెప్పారు.ఈనెల 22వ తేదీన ఉదయం విగ్నేశ్వర పూజ స్వస్తి వాచనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు.22వ తేదీ సోమ వారం బాలాత్రిపుర సుందరీదేవి అలంకారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు,23వ తేదీ మంగళవారం గాయత్రీదేవి అలంకరణ, 24వ తేదీ బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారం,25వ తేదీ గురువారం పర్వతవర్థినిదేవి అలంకారం,26వ తేదీ శుక్రవారం మహాలక్ష్మీ అలంకారం సాయంత్రం కుంకుమార్చన 27వ తేదీ శనివారం, గౌరీదేవి అలంకారం,28వ తేదీ ఆదివారం భువనేశ్వరి అలంకారం,29వ తేదీ సోమవారం సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు 30వ తేదీ చండీవ నం దుర్గామాత అలంకారం దుర్గాష్టమి ప్రత్యేక పూజలు జరుగుతాయని అక్టోబర్ ఒకటవ తేదీ మహిషాసుర మర్దినిదేవి అలంకారము లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ చివరి రోజు అక్టోబర్ రెండవ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి సాయంత్రం విజయదశమి షమీపూజా కార్యక్రమాలు జరుపనున్నట్లు వివరించారు.లక్ష కుంకుమార్చన లో పాల్గొనే భక్తులు 116 రూపాయలు టికెట్టు పొందాలని శ్రీదేవి నవరాత్రుల ఉత్సవం సందర్భంలో తొమ్మిదిరోజులు అమ్మ వారి కి అర్చనలు జరుపబడతాయని అమ్మవారికి విశేషాలంకారంలో పూజలలో పాల్గొనే భక్తులు 1116 రూపాయలు రుసుము చెల్లించి పాల్గొనాలని దాతలకు ఐదు లడ్డూలు అమ్మవారి ప్రసాదంగా ఇవ్వబడతాయని ఈవో వివరించారు.ఈ అవకాశా న్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈవో కోరారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆటలను ఆడారు. పాఠశాల డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు తెలంగాణలో ముఖ్యమైన పండుగ బతకమ్మ పండుగ అని అట్టి పండుగను విద్యార్థులు బతుకమ్మలను పేర్చి పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.మనమందరం సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, రామలీల, రాజేశ్వరి, శైలజ,కల్పన శిరీష , స్వీటీ రెడ్డి, నవనీత ,కల్పన విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**




మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముట్టడి ధర్నా కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు.వికలాంగులకు,వృద్ధులకు. వితంతువులకు. బీడీ కార్మికులకు. చేనేత కార్మికులకు.ఒంటరి మహిళాలకు,కిడ్నీ బాధితులకు,హెచ్ఐవి బాధితులకు కాండరాల క్షిణించిన వారికీ చేయూతపెన్షన్ లు పెంచాలని,కొత్త వారికి పెన్షన్లు ఇవ్వాలనిడిమాండ్ తో యాదగిరిగుట్ట మునిసిపల్ కార్యాలయం ముట్టడితోపాటు మునిసిపల్కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

## రేణికుంట నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక, మట్టి రవాణా

**రాజాపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** రాజపేట మండలం రేణిగుంట గ్రామం నుండి మట్టి ఇసుక రవాణా అక్రమంగా యదేచ్ఛగా కొనసాగుతుంది. శుక్ర, శనివారం రెండు రోజులు నిబంధనలను పక్కకు పెట్టి 12 ట్రాక్టర్లలో మట్టి, ఇసుక అక్రమ రవాణా చేశారు. ఈ విషయం తహసిల్దార్ కు కూడా జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఇసుక డంపు వేలం పాట పాడి నాలుగు రోజుల నుండి ఇష్టమొచ్చినట్లుగా డంపును సాకు చూపుతూ ఇసుక రవాణాను చేపట్టారు.మట్టిని కూడా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకలోటు లేకుండా చూడాలని అక్రమ మట్టి రవాణాపై మైనింగ్ అధికారులు స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఘనస్వాగతం

**ఆలేరు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**




హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని 584 మండలాలకు బస్సు యాత్రగా బయలుదేరిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ రాష్ట్రఉద్యమ నాయకుడు చామ శ్రీనివాస్ మాట్లాడుతూ.గత ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల అన్యాయం చేసింది.అయితే ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, స్వతంత్ర సమరయోధులుగా పెన్షన్, హెల్త్ కార్డు తదితర హామీలను ఇచ్చిందని, ఈ హామీలను తప్ప కుండా నెరవేర్చాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేస్తున్న ఈ యాత్రలో భాగంగానే శనివారం ఆలేరుకు చేరుకున్నామని,తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను హక్కులను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మోరిగాడి వెంకటేష్,కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్,ఉద్యమనాయకులు ఆడెపు బాల స్వామి, పద్మ సుదర్శన్,మోరిగాడి అశోక్,రచ్చ రామ్, నర్సయ్య, కుడికాల భాను,బందెల విష్ణు,ఏ. భాస్కర్,సిద్ధులు,నీలయ్య,మందుల కృష్ణ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా నిర్మించుకోవాలి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా నిర్మించుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను దసరా లోపు పూర్తిచేసుకోవాలని అన్నారు.అనంతరం పిఎంఏవైజి సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, పాఠశాల ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రావు, కారోబార్ పలుగుల ప్రశాంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తుర్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో శనివారం జరిగింది.గ్రామానికి చెందిన దుబ్బాల శ్రీకాంత్రెడ్డి(42) తన వ్యవసాయ బావివద్ద చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై తక్యుద్దీన్ కేసు నమోదు చేసుకున్నారు.అనంతరం బాడీని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సింది ఉందని అన్నారు.




## శ్రీ స్వామివారి సేవలో హైకోర్టు జడ్జి

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామివారిని శనివారం హైకోర్టు జడ్జి కే. శరత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ప్రధానాలయంలోని ధ్వజస్తంభ దర్శనానంతరం స్వయంభుల దర్శనం చేసుకొని గోత్రనామార్చిన పూజలు చేశారు.అర్చకులు స్వర్ణ పుష్పార్చన చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం వేద ఆశీర్వచనం మంటపంలో జడ్జి శరత్ కు అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేయగా అభిషేక లడ్డు ప్రసాదాన్ని,శ్రీ స్వామివారి చిత్రపటాన్ని ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి అందజేశారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**ఆలేరు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలోని తాసిల్దా ర్ కార్యాలయంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓటు జాబితా తయారు గురించి కార్యాలయం సిబ్బందికి, బిఎల్ఓ లకు తగు సూచనలను సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు,డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్,ఆర్ఐ పూర్ణచందర్, భద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ స్వామి, అశోక్, రాజశేఖర్, సురేష్,తేజ, వెంకటేష్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## గౌటె లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**రాజాపేట,సెప్టెంబర్20,ప్రభాతవార్త:**




గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేట లో ఇటీవల మరణించిన గడ్డం లక్ష్మి కుటుంబానికి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ శనివారం 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కూతురు లింగం, సున్నం బట్టి రాజు,దోమల పాండు, జాంగిర్ వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, గౌటే సతీష్,ఎనబోయిన వెంకటేష్,గౌటే అరుణ్,దార్ల కనకరాజు, గౌటే భాస్కర్,గౌటే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీ ప్రకారం పెన్షన్ పెంచాలి

*పెన్ పహాడ్,సెప్టెంబర్ 20( ప్రభాత వార్త )*

ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పింఛన్లను పెంచాలని పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు శనివారం వినతి పత్రం అందజేసినారు ,మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా వికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ అనంతారం, పొట్లపాడు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు వికలాంగులు ముట్టడించినారు . గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెన్షన్లను పెంచాలని గత 20 నెలలుగా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వస్తుంది గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000 నుంచి 6000 పెంచుతామని వృద్ధులకు 2000 నుంచి 4000 పెంచుతామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి గ్రామ శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి మరియు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొండేటి గోపి మాదిగ మామిడి నాగార్జున మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# దినచర్యగా రైతుల యూరియ కష్టాలు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్20(ప్రభాత వార్త)*

దేశానికి అన్నం పెట్టె చేతులు యూరియ చేతులు చాచి అడిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవట్లేదు. నిద్రహారాలు మాని రోడ్ల మీద అన్నం తింటూ ఇంట్లో ఉన్న వాళ్ళందరూ వంతులవారీగా గంటల కొద్ది క్యూలో నిల్చున్న యూరియ సరఫరా చేయట్లేదని రైతులు ప్రతి రోజు రోడ్ల పైకి ఎక్కి నిరసన చేస్తున్నారు. శనివారం పి ఏ సి యస్ ముందు జాతీయ రహదారి పై వరసగా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు వచ్చిన యూరియ లోడ్ రైతులకు అందించడంలో పూర్తిగా అధికారులు విఫలం అయ్యారని యూరియ పక్క చేతులు మారుతుందని ఆవేదనతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులు రాత్రి పూట పిఏ సి యస్ ముందు పడు కొని పడిగాపులు కాస్తున్నారు. అధికారులు, నాయకులు చొరవ తీసికొని సక్రమంగా రైతులకు అందేలా చూడాలని రోడ్లను స్తంబింబ చేశారు.అర్వపల్లి యస్ ఐ ఈట సైదులు మరియు పోలీసులు జ్యోక్యంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరిక

*నాగారం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గైగుళ్ళ లింగస్వామి శనివారం కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లె ట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య గడిచిన 22 నెలలలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైంది అని తెలపడానికి నిదర్శనమే ఈ బి ఆర్ఎస్ పార్టీకి పార్టీలో చేరికలు అని అన్నారు గత పది సంవత్సరాలు పాటు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అంచలంచలుగా అభివృద్ధి చెందిందని సూచించారు గడిచిన 22 నెలల కాలంలో రైతులను ఉసురుబోసుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో ఢీకొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యానాల నరసింహారెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు జి సైదులు వీరయ్య యాదగిరి సతీష్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జడ్పిహెచ్ఎస్ అర్వపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్20(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి జాడ్పిహెచ్ఎస్ లో విద్యార్థిని విద్యార్థులు తమ ఉపధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి అంగరంగ వైభావగా తెలంగాణ రాష్ట్ర పూల పండుగను ముందస్తుగా ఘనంగా జరుపుకొన్నారు. బతుకమ్మ అట పాటలతో నృత్యలతో సంబరాలు చేశారు.

# ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి

*నాగారం సెప్టెంబర్ 20 ప్రభాత వార్త.*

మహిళలు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని మండల వైద్యాధికారి యనగందుల నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుంచి అక్టోబర్-2 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వాస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్) కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ, ఈఎన్టీ, నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంత, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ తదితర వ్యాదులపై ప్రత్యేక నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్పెషలిస్ట్ డాక్టర్, మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ నూర్జిబా మానసిక రోగులను పరీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్వో అరుణ కుమారి, సూపర్ వైజర్ రామచంద్ర, వినోద, సిబ్బంది సుజాత, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ..

*నూతనకల్.. సెప్టెంబర్ 20 ప్రభాత వార్త.*

.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు.శనివారం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులచే బతుకమ్మలను పేర్చి గౌరీమాతను నెలకొల్పి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భక్తి భావాన్ని పెంపొందించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,ముగుళ్ళ వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్, ముగుళ్ల మధుసూదన్, నల్లగొండ వెంకట్,రమేష్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య,సునీత, యాస్మిన్,హేమలత,ప్రియాంక, పావని,స్వప్న,శృతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఫాతిమా హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్లో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు . ఈ సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని, మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో ప్రకృతిని కొనియాడారు. ఈ సందర్భంగా ఫాతిమా హైస్కూల్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ జరుపుకుంటారు, ఇది ప్రకృతిని, భూమిని, నీటిని గౌరవించే పూల పండుగ అని అన్నారు ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ రాము. అడ్మినిస్ట్రేషన్ అంతోని. జోష్ణ. సోమన్న. నవీన్. అలీ, ఉపేందర్, సిహెచ్ సునీత, సరిత ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు,

# రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

*నాగారం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.*



రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి స్వాతి అన్నారు శనివారం నాగారం మండల పరిధిలోని ఈటూరు వర్ధమానుకోట ఢీకొత్తపల్లి గ్రామాలలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తమనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులను ఎంచుకొని పరిశోధన సంస్థ తయారు చేసిన నాణ్యమైన విత్తనాలను రైతులకు చూపించి నాణ్యమైన విత్తనాలను వాడటం వలన పిలక దశ ఎలా పెంపొందుతుందో తెలియజేశారు పురుగులు తెగుళ్ల లక్షణాలను పరిశీలించి తగు సూచనలు రైతులకు చేశారు రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ నలిని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఏఈఓ సాయిరాజ్ సంధ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

*నాగారం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో మోడల్ స్కూల్లో శనివారం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు విద్యార్థులు బతుకమ్మను పువ్వులతో పేర్కొని బతుకమ్మను చేసినట్లు పేర్కొన్నారు బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి వైభవాన్ని పెంపొందించే విధంగా ఈ పండుగ నిర్వహిస్తామని తెలియజేశారు అనంతరం విద్యార్థులు పేర్చిన బతుకమ్మ ల తో నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమలింగరాజు లింగయ్య మహేష్ రవి అశోకు రాధా సుమా రాణి పాల్గొన్నారు.






# వరదల వల్ల వరి, పత్తి పంటలకు నష్టం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

కురిసిన వర్షాలకు వచ్చిన వర్దల వల్ల చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలలో వరి, పత్తి చేనులు దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. మండలంలోని దేవలమ్మ నాగారం, దండు మల్కాపురం గ్రామాలలో శనివారం ఏవో, ఏ ఈ ఓ లు పర్యటించి అధిక వర్షాల కారణంగా వచ్చిన వరదలకు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించి ప్రాథమికంగా 63 ఎకరాల వరి చేను, చిన్న కొండూరు గ్రామంలో ఐదెకరాల పత్తి చేనుకు నష్టం సంభవించినట్లుగా



నిర్ధారణ చేశారు. రిపోర్ట్ ని పై అధికారులకు అందజేయడం జరిగిందని, రైతు వారీగా పూర్తి వివరాలతో కూడిన జాబితాను తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఏవో నాగరాజు తెలిపారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సుశీల ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి**

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలోను పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పలు పాఠశాలలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ పాఠశాల యాజమాన్యం స్థానిక గాంధీ పార్కు ఆవరణలో పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి, సుశీల ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. బతుకమ్మ వేడుకలలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులతో



పాటు పాఠశాల యాజమాన్యం కృష్ణారావు, ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు తదితరులతో కలిసి బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడారు. ఈ బతుకమ్మ వేడుకలలో కోమటిరెడ్డి లక్ష్మి తో పాటు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గాంధీ గ్లోబల్ మహిళలు, స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ, దాండియా ఆటలను ఆడి పాడారు.

# రైతులకు ఉచితంగా యూరియా అందిస్తామనడం బూటకం

**జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి**

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గం రైతులకు ఉచితంగా యూరియా అందిస్తామంటున్న ఎమ్మెల్యే మాటలు అంతా బూటకమని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు రైతులు యూరియా కోసం నానా యాతనలు పడుతుంటే గన్మెన్ ఉదంతంతో రూ. 2కోట్ల రూపాయల చెక్కు సిఎం రేవంత్ రెడ్డికిచ్చి ఉచితంగా యూరియా అందిస్తామని చెప్పడం, పక్కదారి పట్టిన యూరియా ఉదంతం కప్పి పుచ్చడానికే ఉచిత యూరియా నాటకం అన్నారు. యూరియా కోసం జిల్లా. మిర్యాలగూడ రైతులు రోడ్డెక్కినప్పుడు కానరాని దానగుణం నేడు దేనికని ఆయన ప్రశ్నించారు. వర్షాలతో పంట నష్టం సిఎం, ఎమ్మెల్యేకు కానరాలేదన్నారు. ఉచితం, సేవా అంటే నమ్మే పిచ్చోళ్ళు ఎవరు లేరన్నారు. రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని. రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలు తున్నదని



యూరియా, ఇసుక, బియ్యం పేరు మీద 200 కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. రాష్ట్రం లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా విఫలమయిందని, దోపిడీ నడుస్తుందని ఆరోపించారు. జిల్లాలోని కాంగ్రెస్ గెలిచిన 11 స్థానాల్లో అభివృద్ధిశూన్యమని అరోపించారు. మున్సిపాలిటీ లో మొక్కలు నాటకుండా 70లక్షల స్కాం చేశారని రాష్ట్ర బిజెపి నాయకులు సాదినేని శ్రీనివాసరావు ఆరోపించారు. యూరియా లారీ దారి మళ్లింపు ముమ్మాటికీ నిజమని విచారణ జరిపి శిక్షి ంచాలన్నారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు బంటు సైదులు, కనపర్తి సత్యప్రసాద్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్, నాయకులు సజ్జల నాగిరెడ్డి, మూల రాజిరెడ్డి, జానకిరాంరెడ్డి, కె.వేణు, చిల్లంచర్ల అభి. జవాజ్ సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

*మెళ్ళచేరువ్వు ప్రభాతవార్త*



ఇష్టకామేశ్వరి స్వయంభు శంభు లింగేస్వార స్వామి ఆలయంలో మసశివరాత్రి సందర్భంగా శివ పర్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ గుడి సేవలు ఘనంగా జరిగాయి నిర్వహణ అధికారి శంబిరెడ్డి, చైర్మన్ శాకం రెడ్డి ,విష్ణువర్ధన్ శర్మ శివ , కొండ రెడ్డి నరసింహారెడ్డి,సాంబయ్య,నాగిరెడ్డి ,చిన్నబాబు, సుందర్ రావు శ్రీనివాసరావు ,శంకర్ రెడ్డి శివారెడ్డి సైదులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 20( ప్రభాత వార్త)*



మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహమ్మదాపురం ప్రాథమిక పాఠశాల, గూడెపుకుంట తండా ప్రాథమిక పాఠశాల, మేఘ్య తండా ప్రాథమిక పాఠశాల, రత్యా తండా ప్రాథమిక పాఠశాల, దోస పహాడ్ ప్రాథమికున్నత పాఠశాల, టీఎస్ మోడల్ స్కూల్ అనాజిపురం మరియు వివిధ పాఠశాలలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోడి లింగయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పద్మ, ఎన్ వెంకటేశ్వర్లు, శ్రవణ్, అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకన్న విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంటను పూడ్చినయువకుడు.

*.నూతనకల్.. సెప్టెంబర్ 20 ప్రభాత వార్త.*

.మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి (ఆర్ అండ్ బి రోడ్డు) పై గుంట ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా మారింది.రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ఆ గుంట వద్ద ప్రమాదం జరిగి ఇబ్బందులు పడడంతో చలించిన గ్రామానికి చెందిన యువకుడు సలీం ట్రాక్టర్ తో మట్టిని తీసుకువచ్చి ఆ గుంటలో పోసి పూడ్చివేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చేశాడు. కాగా స్వచ్ఛందంగా గుంటను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చేసిన సలీం ను గ్రామస్తులు, ప్రయాణికులు అభినందించారు.

# శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబరాలని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పిజి కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముందస్తు గా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను తీరొక్క పూలతో పేర్చి శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు.మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దిర్శనపు అనీల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, జక్కి రెడ్డి వెంకట్ రెడ్డి,గంజికుంట్ల గోపీనాథ్, ఉయ్యాల నరసయ్య,రేగట్టి మల్సూర్, వెంకట్, బెజవాడ నాగేశ్వరరావు, రమేష్, ఆవుల అంజయ్య, ఎం,మల్లారెడ్డి, ఏ,రవళి, అధ్యాపకేతరులు లింగయ్య, నాగరాజు, ప్రకాష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

*తుంగతుర్తి . సెప్టెంబర్ 20.ప్రభాతవార్త:*

మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసిల్దార్ దయానందం అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే ముఖ్యమని అన్నారు విద్యార్థులకు పౌష్టికారమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. తాజా కూరగాయలు తీసుకురావాలని వర్కర్లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**.ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం. నరసింహ ఐపిఎస్, ఎస్పీ.**

*సూర్యాపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 30 వ తేది వరకు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ,ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా,జిల్లాఎస్పీమాట్లాడుతూ.జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు . డి జే లు ఉపయోగించవద్దు అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

*సూర్యాపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 30 వ తేది వరకు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ,ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా,జిల్లాఎస్పీమాట్లాడుతూ.జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు . డి జే లు ఉపయోగించవద్దు అన్నారు.

## జిల్లాలోని పెండింగ్ కేసులు త్వరితగతన పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని న్యాయమూర్తులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని పెండింగు కేసుల పరిష్కారం, తదితర విషయాలపై తగు సూచనలు చేసారు, నూతన జిల్లా కోర్టుల నిర్మాణానికై కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు, డి.సి. పి అక్షాంశ్ యాదవ్ లు హైకోర్టు న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయ రాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత,



భువనగిరి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ , ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ . అజయ్ కుమార్ , చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. తదితరులు స్వాతి, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

*మోతె.. సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.*

.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక బతుకమ్మ అని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ముందస్తు గా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో పాల్గొని బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. వేడుకల్లో డైరెక్టర్ ఇండ్ల అనిల్,



ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తా డా బొల్లేపల్లి కుమార్ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా. బొల్లెపల్లి కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వుల పత్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా, అనాజిపురం గ్రామ సర్పంచిగా, 16 సంవత్సరాలుగా న్యాయవాదిగా చట్టపరంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని అన్నారు. వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కరించే విధంగా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలు తగిన సహకారం అందించాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*



ఆత్మకూరు (ఎం) మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని ఎంఈఓ కె.మహాదేవ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మండల తాసిల్దార్ వి లావణ్య మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. మండలంలోని 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు. అలాగే మండల తహసీల్దార్ వి.లావణ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తాము ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి గురువులె కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వెంకట్రామిరెడ్డి, యం.పి.ఓ.పద్మావతి, సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం జడ్పిహెచ్ఎస్ కి ఫర్నిచర్ అందచేసిన పివిసి కంపెనీ అధినేత

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్20(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జడ్పిహెచ్ఎస్ కి పాఠశాల సామాగ్రిని పివిసి కంపెనీ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ అచ్యుతశర్మ మాట్లాడుతూ విద్యార్థుల అవసరం కోరకు సామాగ్రిని అందించడం జరిగిందని కావున వీటిని సద్వినియోగం చేసుకోవలనన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులు అధినేత మీలా మహాదేవ్ కి కృతజ్ఞతలు చెప్పారు

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 20( ప్రభాత వార్త)*



మండల పరిధిలోని ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యని అభ్యసిస్తున్న ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయుల ను శనివారం ఇటుకల నగేష్, నల్ల వాణి ఉపాధ్యాయురాలలను ఘనంగా పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి ్మ ఉపాధ్యాయులను ఘనంగా ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో సన్మానించినారు ఈ సందర్భంగా పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మండల స్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విలువలను పెంపొందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు వారిని ఉన్నంత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎప్పటికీ మరువలేరన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు మంచి వారి పురోగతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నిమ్మల లీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు మానుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్**

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 20( ప్రభాత వార్త )*



బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై పెడుతున్న అక్రమ కేసులు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మండల కేంద్ర ంలో శనివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు మాను కోవాలి అని చిత్తశుద్ధి ఉంటే రైతులకు సరిపోను యూరియా బస్తాలు అందించాలని రైతులు యూరియా కొరకు అహర్నిశలు రైతు సేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని వెంటనే స్పందించి యూరియా బస్తాలు అందించాలని అన్నారు. మా నాయకుడు మాజీ మంత్రి, శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి గొప్ప నాయకుడు అని ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలచేత దీవించబడిన వ్యక్తి జగదీశ్వర్ రెడ్డి అని. క్యాంపు కార్యాలయంలో ఎ ఫోటో పెట్టాలన అది అధికారులు బాధ్యత అది వారు చూసుకుంటారు. మా మంత్రిగారు మాకేం చెప్పారంటే ప్రజల కోసం మాత్రమే మనం పోరాటం చేయాలని ఆయన సూచించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీ ప్రకారం ఆసరా పెన్షన్ పెంచాలి.



*.మోతె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.*

.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పింఛన్లను వెంటనే పెంచాలని మోతె మండల ఎమ్మార్పీఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మోతె మండలంలోని విభాలపురం, హుస్సేనాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను ముట్టడించి, పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం ఏర్పడి నెలలు కావస్తున్న కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. వికలాంగులకు రూ.4వేలు నుండి రూ.6 వేలు కు, వృద్ధులకు, వితంతువులు, ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు రూ.4 వేలు పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు బైరపంగి విజయ్, బివిహెచ్పిఎస్ నాయకులు సుధాకర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంట వీరబాబు, కొండల్, మొక్క వీరస్వామి మైనంపాటి వెంకటరెడ్డి, దుర్గయ్య శ్రీనివాస్ రెడ్డి ఉదయ్ కుమార్ 10 రూపాయలు పాల్గొన్నారు

## మహిళల్లో ఆధ్యాత్మిక శక్తి తో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

*బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో గల బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం మహిళా శక్తి రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ జనరల్ షికా గోయల్, బ్రహ్మకుమారీస్ జాయింట్ చీఫ్ బి కే సుధేశ్ దీదీ తో పాటు వివిధ రంగాలకు చెందిన మహిళా నాయకురాలు హాజరయ్యారు. మహిళల్లో ఆధ్యాత్మిక శక్తి ద్వారా ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రీ ట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి. కే రాజకుమారి, బి.కే సునీత తదితరులు పాల్గొన్నారు.


# చావు పిలుస్తుందని ఒకరు..మృత్యువుకు ఎదురుగా మరొకరు...

**గాలింపు చర్యలు అనంతరం లభించిన మృతదేహాలు**
**భయాందోళనకు గురవుతున్న పట్టణవాసులు**
**ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

*బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో వరుసగా నీటిలో దూకి మృత్యువు ఒడిలోకి వెళ్లిన సంఘటనలు అందరిని మనసులను కలిచి వేసాయి. ఈనెల 18 న మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో గల లెవెల్ బ్రిడ్జిపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో నాచారం కు చెందిన గుండె నరేష్ వాగు దాటే ప్రయత్నం లో కొట్టుకుపోయి మృత్యువు





ఒడిలోకి చేరుకున్నాడు. మూడు రోజుల గాలింపు చర్యల అనంతరం శనివారం ఉదయం అన్నంపట్ల గ్రామ శివారులో ఎంత దేహం లభ్యమైనది. హనుమకొండ జిల్లా రాంనగర్ కు చెందిన బర్ల సురేందర్ రామంతపూర్ లో నివాసం ఉంటూ ఐ సి ఐ సి బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తున్న సురేందర్ శుక్రవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి బీబీనగర్ పెద్ద చెరువు వద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సురేందర్ తనను చావు నన్ను పిలుస్తుంది అంటూ అతడి ఫోన్లో చేసిన వాయిస్ రికార్డు వైరల్ గా మారింది. తనను గత పది రోజులుగా చావు రమ్మని కోరుతున్నదని దీంతో నేను చావు వద్దకు వెళ్ళిపోతున్నట్లు, ఇందులో ఎవరి ప్రమేయం లేదంటూ వాయిస్ రికార్డ్ తన బంధువులకు పంపి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత పది రోజులుగా మనస్థాపంతో బాధపడుతూ సురేందర్ తనకు ఎలాంటి ఆర్థిక సమస్యలు లేవని, నా చావుకు ఎవరూ కారణం కాదని, నా భార్య పిల్లల్ని ఎవరు ఇబ్బందులకు గురి చేయవద్దని ఒక అంటూ వాయిస్ రికార్డులు పంపి శుక్రవారం ఉదయం బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎన్డిఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో బృందం గాలింపు చర్యలను నిలిపివేసింది. గమనించిన సురేందర్ భార్య సంధ్యారాణి భర్త మరణం తట్టుకోలేక అదే చెరువులో దూకి ఆత్మ హత్యయత్నం కు పాల్పడింది. ఇది గమనించిన స్థానిక పోలీసులు ఆమెను కాపాడారు. సురేందర్ కుమారుడు సాత్విక్ తన తల్లిని ఆత్మహత్య చేసుకోవద్దని ప్రాధేయపడిన సంఘటన అందరిని కంటతడపెట్టించి అందరి మనసులను కదిలించాడు. గాలింపు చర్యలు శుక్రవారం రాత్రి వరకు కొనసాగించారు.



ఉదయం 8 గంటల ప్రాంతంలో సురేందర్ మృతదేహం గుర్తించి పోస్టుమార్టం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి. వరుసగా రెండు సంఘటనలు బీబీనగర్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి...బీబీనగర్ పెద్ద చెరువులో వరుసగా జరుగుతున్న సంఘటనలతో బీబీనగర్ పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తరచుగా బీబీనగర్ చెరువులో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు, ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటనలు జరుగుతున్న ప్రజా ప్రతినిధులు అధికారులు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం పట్ల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే అతిపెద్ద చెరువు ఉండడం, ఇలాంటి సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్న ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు, చర్యలు తీసుకోకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో అనే భయంతో బ్రతకాల్సి వస్తుందని పట్టణవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మైనారిటీలకు రెండు కొత్త పథకాలు

*భువనగిరి, సెప్టెంబర్ 20*

మైనారిటీల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం మరోసారి ముందడుగు వేసింది. మైనారిటీ మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక సహకారం అందించేందుకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రెండు కొత్త పథకాలను ప్రకటించింది. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి. సాహితీ ఈ పథకాల వివరాలను వెల్లడిస్తూ, అర్హులైన వారు తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహితలు, స్వయం ఉపాధి సాధించేందుకు ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందిస్తుందన్నారు. మిస్కీన్ వర్గాలైన ఫకీర్, దుదేకుల వంటి వెనుకబడిన వర్గాలకు వాహన సౌకర్యం కల్పించడం ద్వారా జీవనోపాధి అవకాశాలు పెంచడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజనపథకంకిందవితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు ఒక్కొక్కరికి రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రేవంతన్నా కా సహారాఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొనుగోలుకు రూ. లక్ష గ్రాంట్ కింద రుణం మంజూరు చేయడం జరుగుతుందని , దింతో వాహనాల ద్వారా పనులకు వెళ్లడం, చిన్న వ్యాపార సరఫరాలు, జీవనోపాధికి రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. అరులైన అభ్యర్థులు వచ్చే నెల 6 లోపుదరఖాస్తులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని, ఆధార్ కార్డు,, రేషన్ కార్డు , ఆదాయ, కుల ధృవీకరణ ప్రత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ ఖాతా వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# మాదకద్రవ్యాల కోసం వాహనాల తనిఖీలు



*మిర్యాలగూడ. సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఈదులగూడెం చౌరస్తా వద్ద శనివారం రాత్రి పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ప్రధానంగా కార్లలో తనిఖీలు చేశారు. మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్ తరలిస్తున్నారని అనుమానంతో తనిఖీలు చేసినట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. డాగ్స్ ద్వారా తనిఖీలు నిర్వహించామని చెప్పారు. మాదకద్రవ్యాల రవాణాన్ని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఈ తనిఖీలు చేపట్టామన్నారు. ఆయన వెంట ఎస్సై అమ్రిన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

*భువనగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. శనివారం ఆయన భువనగిరి మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్‌లో మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో, పదో తరగతిలో ఎంత మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారో తెలుసుకున్నారు. టీచర్లు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యే విషయాన్ని అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా, ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యమైన విద్య అందించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ పాఠశాల వంటగదిని కూడా పరిశీలించారు. కొంత అపరిశుభ్రంగా ఉండటంతో, ప్రతిరోజూ శుభ్రత పాటించాలని సూచించారు.



రోజువారీ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న రాగి జావ నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, అందరికీ ప్రతి రోజు తప్పక అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు దీన్ని ఇష్టంగా తాగుతున్నారా అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

# భూ భారతి చట్టం ద్వారా దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

*నూతనకల్.. సెప్టెంబర్ 20 ప్రభాతవార్త..*

భూ భారతి చట్టం 2025 ద్వారా దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం కోసం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజ్ చేసి అర్హులైన రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 12 అక్టోబర్ 2020 నుండి 10 నవంబర్ 2020 తారీకు వరకు ఆన్లైన్లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ భూ భారతి చట్టం 2025 ద్వారా రెగ్యులరైజ్ చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని దానిలో భాగంగానే సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజ్ చేసి అర్హులైన రైతులకు పాస్ పుస్తకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 22 నుండి క్షేత్రస్థాయిలో సర్వేను నిర్వహిస్తున్నట్లు దీనికిగాను తహసిల్దార్ కార్యాలయ సిబ్బందిని ఆరు గ్రూపులుగా విభజించడం జరిగిందని, వారు నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన రైతుల భూములను సర్వే చేయడానికి రావడం జరుగుతుందని, వచ్చిన రెవిన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని వారు కోరారు. దీనితో పాటుగా మండలంలో దీర్ఘకాలిక భూ సమస్య దేశముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి పెద్ద పట్టేదారు భూములను చాలామంది రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, అది సీలింగ్ భూ పరిమితి చట్టం కంటే ముందు కొనుగోలు చేయడం జరిగిందని, ఆ భూములను కూడా కొనుగోలు చేసిన రైతులందరికీ సాదా బైనమా ద్వారా రెగ్యులరైజ్ చేసి పాస్ పుస్తకాలు అందజేసే అవకాశం ఉన్నందున వారి భూములను కూడా సర్వే నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 2000 ఎకరాల భూమిని రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, కావున నూతనకల్ మండలంలో 1500 ఎకరాలు రైతులు కొనుగోలు చేయగా, మద్దిరాల మండలంలో 500 ఎకరాల భూమిని రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, ఆ భూమిని సర్వే చేయడం జరుగుతుందని రైతులంతా సర్వేకు సహకరించాలని తహసిల్దార్ కోరారు. ఈ సర్వే సోమవారంమండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామం నుండి ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి రైతులంతా తమకు కలిగిన భూమికి సంబంధించిన పత్రాలను తో పాటు వారి యొక్క హద్దులను సరిగ్గా చూపించడంతోపాటు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలని, మధ్యవర్తులను నమ్మి ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేబిస్ వ్యాధిపై అవగాహన

రాజాపేట,సెప్టెంబర్20, ప్రభాతవార్త:




రాజాపేట ఉన్నత పాఠశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం రేబిస్ వ్యాధి గురించి మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి అవగాహనకల్పించారు.మొదట విద్యార్థిని విద్యార్థులతో ప్రపంచ రేబిస్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించి, ప్రతి సంవత్సరం 37. 70 లక్షల మంది ప్రజలు కుక్క కాటుకు గురివుతున్నారన్నారు.ప్రతి నిమిషానికి 7 మంది ప్రజలు కుక్కకాటికి భాద పడుచున్నారని,రేబిస్ వ్యాధితో 15 సంవత్సరం వయసు గల పిల్లలుఎక్కువగా 3060 మంది కుక్క కాటుకు గురివుతున్నార న్నారు.ఈ వ్యాధి రాకుండా పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రతి సంవత్సరం తప్పకుండ ఇప్పించాలని, కుక్క ప్రజలను కరిచిన పుడు గాయాన్ని నల్ల నీటి తో 20 నిమషాలు డెటాలు ద్రావణం తో శుభ్రం గా కడిగి,దగ్గరలో వున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి డాక్టర్ సలహా మేరకు టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం లో 320 మంది విద్యార్థులు, మండల విద్యాధికారి, చందా రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు,ఉపాధ్యాయులు, పశు వైద్య సిబ్బంది కే. రవి, టీ. శ్రీకాంత్, బర్మా వరుణ్ పాల్గొన్నారు.

## పులిచింతల ప్రాజెక్టు సందర్శించిన కెఆర్ఎంబి చైర్మన్ బి పి పాండే



చింతలపాలెం సెప్టెంబర్ 20 (ప్రభాత వార్త) :!!

!మండలంలోని పులిచింతల ప్రాజెక్టును కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబీ) చైర్మన్ బి పి పాండే శనివారం సందర్శించారు. ప్రాజెక్టు డ్యాం వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రాజెక్టు డ్యాం పరిసరాలను స్వయంగా పర్యవేక్షి ంచారు. అనంతరం పులిచింతల జెన్కో పవర్‌హౌస్‌ను సందర్శించి, విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులు, ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, ఇంజనీర్లు చైర్మన్‌కు వివరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట బోర్డు సభ్యులు కె కె జంగిడ్, పులిచింతల ప్రాజెక్టు సీఈ బి రాంబాబు, ఈఈ గుణకరరావు, డివిజన్ ఈఈ రామచంద్ర, డీఈఈలు అరుణకుమారి, సంతోష్ రాథోడ్, వెంకట్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సహజ కవి షేక్ సుభాన్కి సన్మానం

ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ :

శనివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు ఏం ఈ ఓ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సహజ కవి షేక్ సుభానికి ఉపాధ్యాయులచే ఘనంగా సన్మానం



చేసారు ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని, విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఒక విద్యార్థి భవిషత్ ఉపాధ్యాయుడి బోధనలతోనే ముడి పడి ఉంటుంది అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ని గుర్తించి ఉపాధ్యాయులపై పాటలు కవితలు రాసి పాడిన సహజ కవి షైక్ సుభాన్ సార్ ని తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏం ఈ ఓ కే శ్రీనివాస్ అమృత్తయ్య జార్జ్ సత్యనారాయణ సరోజినీ దేవి అనిత గౌసియా భాను వినయ్ కుమార్ కుమారస్వామి వెంకటేశ్వర్లు లక్ష్మి ్మ రామ్ సాయిబాబా రామ్ పాల్గొన్నారు

## రాజపేటలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ ప్రదర్శన

ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ కు పయనం

రాజాపేట, సెప్టెంబర్ 20 ,ప్రభాతవార్త:




హైదరాబాదు నర్సింగ్ హోమ్ కన్వర్షన్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రం ఫోటోఎక్స్పోకు శనివారం రాజాపేట మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బయలుదేరారు.ఎక్స్పోలో కొత్తగా అప్డేట్ వర్షన్ లో కెమెరాలు సంబంధించిన గూడ్స్ స్టాల్స్ ఏర్పాటు చేసారు.ఫోటోగ్రాఫర్స్ కు ఉన్న సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వా రా ప్రతి ఫోటోగ్రాఫర్ కి రుణాలు ఇవ్వాలని హైదరాబాద్ నర్సింగ్ హోమ్ కన్వెన్షన్ లో భారీబహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ తెలియజేసారన్నారు.ఈ కార్యక్రమానికి రాజాపేట మండలాధ్యక్షుడు బీర్రు శ్రీనివాసులు,కార్యదర్శి పదిరుపొంది, జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్దులు, బీర్రు సురేష్ , పెంట రామకృష్ణ, ఎలగందుల శ్రీనివాస్ , పెంట రాజు , బేతి రవి ,వెంకటేష్ ,స్వామి, సురేష ,రాజాపేట మండల ఫోటోగ్రాఫర్స్ ఈ కార్యక్రమానికి బయలుదేరిన వారిలో ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన యూనివర్సిటీ విద్యార్థులు

తుర్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల అరుణ్ తేజ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు శనివారం సందర్శించారు. ఒక్క ఆవుతో 30 ఎకరాల శ్రీ సుభాష్ పాలేకర్ విధానంలో గత ఐదు సంవత్సరాలుగా యువ రైతులు వ్యవసా యం చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులకు ఎద్దుగానుగా నూనె తయారీ విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు.జీవామృతము, ఘన జీవామృతము,దశ ప్రాత కషాయము,బీజామృతము,పల్లి నూనె,కొబ్బరి నూనె,నువ్వుల నూనె,వెర్రి నూనెలు ఆముదము నూనెల తయారీ విధానాన్ని గురించి స్వయంగా చూసి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్ తేజ ప్రకృతి వ్యవసాయక్షేత్ర యజమానులు దేగల సుధాకర్, దేగల రవీందర్ ,మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు ఎం విక్రమ్, సాయి, జి ఆదిలక్ష్మి, ఎం తేజ, ఎన్ కీర్తి ,వెంకట్, కళ్యాణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.


## పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలీ నగర్లో సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ఆయన ప్రారంభించి పోషణ మాసం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయం కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అదేవిధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో సుమారు రెండు లక్షల విలువగల 20 డ్యూయల్ డెస్క్ బెంచీలు, రెండు కంప్యూటర్లు, ఒక ప్రింటర్, స్పీకర్, పాఠశాలకు పెయింటింగ్స్‌ను ఇప్పించగా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించి విద్యార్థులకు మంచి గుణాత్మకమైన విద్యను కంప్యూటర్ పరిజ్ఞానంతో నేర్పించాలని సూ చించారు. ఒద్దుల కృష్ణారెడ్డి సుమారు లక్ష రూపాయల విలువగల మూడు డిస్క్ టాప్ టేబుల్స్, ఒక బీరువా, విద్యార్థులకు కుర్చీలు, పాఠశాల సిబ్బందికి టేబుల్స్, కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేంద్రరెడ్డి , గౌని రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, ఎ సి డి పి ఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, రమాదేవి, ఉపాధ్యాయులు శివరాం, సి ఆర్ పి శ్రీను, సరిత, సైదా బేగం, గౌస్య, ఫరీదా బేగం, శశికళ, యాదమ్మ, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు చంద్రయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ప్రజా సేవకుడు చంద్రయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సింగం కైలాసం అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన దశదినకర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఎంతోమందికి వైద్య సేవలు అందించిన ఘనత ఆయనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగల వెంకటేష్, కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, కోడెం నగేష్, పెండెం రవి, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో వల్లూరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి శనివారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని మల్లయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షుడు నీల నరసయ్య, ఉపాధ్యక్షుడు ఎర్రగుంట రవీందర్ (అనిల్), మాజీ ఉపసర్పంచి బూత్కూరు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ల చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎర్రగుంట సునీల్, రావుల బాలయ్య, పెంటపర్తి సంతోష్ రెడ్డి, వల్లూరి జగన్,గంధమాల యాదగిరి ల ఆధ్వర్యంలో అందజేశారు.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

తుర్కపల్లి ,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో పనిచేయుచున్న బి. హారతి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోక్కుల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించాలని ముఖ్యఉద్దేశంతో పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉన్నందున తన సొంత నిధులతో వాలెంటైర్ టీచర్ అల్వాల ప్రవల్లికను నియమించినట్లు తెలిపారు.ఆమెకు మూడు నెలల జీతం 24 వేల రూపాయ లను అందజేసినట్టు తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యా బోధనను నేర్పించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంజుల,మాజీ ఎంపీటీసీ గుంటి రమేష్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ దండబోయిన పోచమల్లు, మాజీ వార్డ్ మెంబర్‌గురు శ్రీశైలం,రాజశేఖర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

రాజపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



కల్లుగీత కార్మిక మండల సమావేశం కరపత్రాన్ని శనివారం రాజపేట లో ఆవిష్కరించారు. .మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున గౌడ సోదరులు పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్, కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు భీమగాని గోపాల్‌గౌడ్,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన కథలు: పోరాటాలు,సంస్కృతి,చైతన్యం

**గట్టుప్పల్,20సెప్టెంబర్,ప్రభాతవార్త:**
భారత ఉపఖండం విభిన్న జాతులు,భాషలు, సంప్రదాయాల కలయిక.ఈ విస్తృత పరిచయాల్లో గిరిజన సముదాయాలు శతాబ్దాలుగా నివసిస్తూ ,తమ ప్రత్యేక జీవన శైలి,భాషలు,సామాజిక విలువలను కాపాడుకుంటున్నాయి.తెలంగాణలో వీని ప్రాధాన్యత ప్రత్యేకం. అడవులు, కొండలు, నదుల ప్రాంతాల్లో నివసించే కోయ,గోండు, లంబాడీ,ఎరుకలవంటి తెగలు భూ కృషి ,వృక్ష రక్షణ,సంప్రదాయ కళల్లో ప్రసిద్ధి.వారి జీవనం ప్రకృతి ఆధారితం. వ్యవసాయం,వృక్షాల పండ్ల సేకరణ,వ్యన్యప్రాణుల సంరక్షణ,స్థానిక వనరుల వాడకం ద్వారా ఆర్థిక,ఆహార అవసరాలు తీరుస్తారు. కుంట, జాంగ, మాదిగ, రంగారెడ్డి సమూహాలు ఈ శైలిలో ముందుండి పొలవరం పండుగ,సింగినేలా వేడుకల వంటి ఉత్సవాలు సమాజాన్ని ఏకం చేస్తూ,నాట్య,పాట,జానపద కళలద్వారా తరాలకు సంప్రదాయాలను అందిస్తున్నాయి. గిరిజన మహిళల కుటుంబ నిర్వహణ ఆహార తయారీ కలల సంరక్షణలో కీలకం.దరాఇ



కవిత్వం,పాటలు,అనుభవాలు,ప్రకృతి అవగాహనను వ్యక్తం చేస్తాయి. స్థానిక భాషలు, పలుకుబడులు, జానపద కథలు,నైతిక పాఠాలు,సామాజిక నియమాలు,ప్రకృతి ఆధారిత జీవనాన్ని యువతకు బోధిస్తాయి.ఈ కథలు వినోదం మాత్రమే కాక,సామాజిక ,ఆధ్యాత్మిక, ఆర్థిక విషయాలను ప్రతిబింభి స్తాయి.అయితే ఆధునీకరణ,భూసంపత్తి,సమస్యలు, విద్య,ఆరోగ్య అవకాశాల లోపం వంటివి వారిని ఇబ్బంది పెడతున్నాయి.ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు కార్యక్రమాలు చేపట్టినా సాంప్రదాయ ఆధునిక జీవనం మధ్య సమతుల్యం అవసరం.గిరిజనులు పట్టణాలకు దూరంగా ప్రకృతి వనరాల్లో నివసించి అభివృద్ధి చెందని సమూహాలు,వారి జీవనం భౌగోళిక పరిమితులు,సంప్రదాయ ఆర్థిక, సామాజిక ప్రమాణలపై ఆధారపడి ఉంది.ప్రధాన సమస్య భూ సంబంధితమే.భూమిని ప్రాణంగా ప్రేమించే గిరిజనుల స్వంత భూములపై అక్రమణలు,విదాన పరిమితులు,రైతు హక్కుల అశ్రద్ధ వారిని కలవరపరుస్తున్నాయి.1970ల తెలుగు కథల్లో శ్రీకాకుళం గిరిజన పోరాటాలు ప్రతిబింభించి అవగాహన పెంచాయి. 1952 జాతీయ అటవీ విధానం అడవులను సార్వజనిక ఆస్థిగా ప్రకటించి,వారి సాంప్రదాయ జీవనాన్ని ప్రభావితం చేసింది.పోలవరం ప్రాజెక్టు వలసలు, జలాశయాలు జీవనాన్ని హాని చేస్తున్నాయి. ప్రకృతి వైఫరీత్యాలు,వరదలు,పొడి వానలు, వ్యవసాయాన్ని ప్రతికూలం చేస్తున్నాయి. కరువు,ఆకలి తక్కువ సంపత్తి వార్గన్ని తీవ్రంగా బాధిస్తున్నాయి.మత పార్పిడిదాడులు, సంప్రదాయలను కలుషితం చేస్తున్నాయి.ఆచార వ్యవహారాల్లో వృధ్ధుల సూచనలు, సామాజిక నియమాలు, కొనసాగడంలో కష్టాలు,చైతన్యం, విద్యా లోపం, రాజకీయా హక్కుల్లో పాల్గొనడంలో అడ్డంకులు, మహిళల హక్కులు ,కుటుంబ వృత్తి సమస్యలు,శ్రమ దోపిడీ,పరిరక్షణలేకపోవడం బాధ.ఆధునిక పరిణామాల్లో బేధభావం,ఆర్తిక అవకాశాల లోపం,పాలనా పరిమితులు కొనసాగుతున్నాయి.సాహిత్యంలో భూ సమస్యలు ఖమ్మం గిరిజన ఈవన సంఘర్షణలు, అగ్రహాలు,ప్రతిఘటనలుగా ఛిత్రించబడ్డాయి. శిరంశెట్టి కాంతారావు " ఊత కర్రలు", " బిగిసిన పిడికిళ్లు"లో భూ ఆక్రమణలు,శ్రమదోపిడి ,సాంప్రదాయ జీవన ప్రభావాలు స్పష్టం.కోదండయ్య యోగిరావు పాత్రలద్వారా చైతన్యం,హక్కుల పోరాటం వ్యక్తమవుతాయి.

మంగలిగూడెం సాగు భూముల ఆక్రమణ పట్టాలు,విద్యావంతులైన గిరిజనులు నిజాలు తెలుసుకుని ఎదురుతిరగడం అవగాహన పెంచుతుంది.పోలవరం ప్రాజెక్టు ప్రభవాలు,జీవన పోటెత్తిన జనసంద్రంలో గోదావరి ముంపు గూడెంల జీవనస్థితి,భూ నష్టాలు,అవాంతరాలుగా



చూపబడ్డాయి.దిలావర్ "అరణ్యరోధన"లో ముంపు బాధితులు,పునర్వవస్థాపన సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వివరించబడ్డాయి.ఈ కథలు,ఆర్థిక,భౌతిక పరిమితులకు అందు సామాజిక,సాంస్కృతిక,మానవత్వ మాపకాలుగా ఆత్మగౌరవం భూహక్కుల చైతన్యం ప్రకృతి అవగాహ నను అందిస్తాయి.ప్రకృతి వైఫరీత్యాలు ఉదయ మిత్ర "దాడి"లో ఆదిలాబాద్ గిరిజనులపై వరదులు,వర్షాలు,పొడి ప్రభావాలు ఖచ్చితంగా ఛిత్రించబడ్డాయి.నీటి నిల్వ ,భూ నష్టాలు,పంటల ప్రభావం,ఆత్మగౌరవం,పోరాట ధైర్యం స్పష్టం.ఈ కథ భౌతిక ఆర్థిక పరిమితులకు అందు,మానవ, సామాజిక ఆధ్యాత్మికత ప్రభావాలను గ్రహింపజేస్తుంది. కురువు, ఆకలి, తుమ్మటి రఘోత్తమరెడ్డి "పనిపిల్ల""లో ఉన్నత–పేద వర్గాల విభేదాలు,ెండేళ్ల కరువు,మానసిక–ఆర్థిక ,సామాజకి మార్పులు విశ్లేషణాత్మకంగా వర్ణించబడ్డాయి.

మహేంద్ర మానసిక సంఘర్షణ,నాయకపాళ్ల తెగ సామాజిక నిర్మాణం అర్థం చేస్తాయి.బోయ జంగయ్య 'అడవిలో పూలు"లో రాలాలు,మోతా పాత్రల ద్వారా పేదరికం,కూలీ శ్రమ,ఆహార లోపంవల్ల ఆకలి చావులు అగ్రంగా ఛిత్రించబడ్డాయి. మానవ హక్కుల కమీషన్ పరిశీలన వాస్తవికత,అవగాహన అందిస్తుంది.ఈ కథలు మానవ హక్కులు,చైతన్యం,న్యాయ పరిరక్షణ అవసరాన్ని ప్రతిబింభిస్తాయి.మత మార్పిడి పెద్దం అనసూయ " మూగబోయిన శబ్ధం"లో తీతు గుంపు యువతి చదువు,ఉద్యోగం,నాగరిక జీవనంతో మూల గూడెం సంప్రదాయా కట్టుబాటు చూపబడింది.మత మార్పిడి ప్రభావాలు, చైతన్యం,అభివృద్ధి డోలోళ్లు,కర్మకాండలు,విభిన్న థృక్ఫథాలు అందిస్తాయి.మత సంప్రదాయ ప్రాథధాన్యత,నాగరికత,అవాంతరాలు,హక్కుల పరిరక్షణ సాహిత్యంలో వ్యక్తమవుతాయి.ఆచార వ్యవహారాలు,సమ్మెట ఉమాదేవి " అమ్మ కథలు" , "రేల పూలు" (17కథలు)దైనందిన జీవనం, సంప్రదాయ పాటింపు,వ్యక్తిగత సామాజిక సమస్యలు నిక్షిప్తంగా చూపబడ్డాయి.అల్లం రాజయ్య "మలుపు నాగరికత"లో గోండు జీవన సానేకూలత మలుపు,సాంస్కృతిక మార్పు ,నైపుణ్యాలు ప్రతిబింభిస్తాయి.ఈ కథలు ఆధార ప్రాముఖ్యత ,చైతన్యం,పరిరక్షణ అవసారాన్ని అందిస్తాయి.చైతన్య బిఎస్.రాములు "అడవి"లో వెన్నెల గిరిజనుల పోరాటం,యువతుల మోసాలు, ధైర్యం,అవగాహన వ్యక్తమవుతాయి. జనపరెడ్డి సత్యనారాయణ "అడవిలో మల్లెలు" (1961 భారతి)లో అక్రమార్కులకు సమాధానం, ఆత్మస్థైర్యం,యువశక్తి ప్రతిబింభిస్తాయి.ఈ కథలు

ఎదుగుతున్న చైతన్యం,సానుకేల మలుపుల అవసరాన్ని తెలియజేస్తాయి.స్త్రీ సమస్యలు మయూరి "మాబడి(1988 అరుణతార)లో ఆదివారి సుక్కు మహిళల మానసికత,ఉధ్యమ ఏకాంతం,ధైర్యం సవివరం,అల్లం రాజయ్య " బురద"లో ప్రపంచీకరణ కృత్రికమ

కరువు,వలసలు,శరీర వ్యాపారం,బిడ్డల రక్షణ సవాళ్లు ,సమూహ బాధ్యత ,పరిష్కాలు చూపబడ్డాయి.ఈ కథలు మానసిక సామాజిక సమస్యలు సమిష్టి సామర్థ్యాన్ని



ప్రతిబింభిస్తాయి.వెట్టి శ్రమ దోపిడి పి.చంద్ "రాధాబాయి"లో సాఘ కుటుంబం,నరసింంహ ఇస్తు చంపబడటం,రాధాబాయి కాయ కష్టం,ఇసుక వ్యాపార దోపిడి స్పష్టం.వర్తమాన సమస్యలు గోపి భాగ్యలక్ష్మి 'జంగుబాయి' ,నాగమణి 'గంగపొంగు' ,'బాల్యాన్ని రక్షించు' బతుకు పయనం' ,"దేవేంద్రి", 'భాగీరథీ'లో ఆచారాలు,స్త్రీ స్వేఛ్ఛ,బాల్య అనుభవాలు ప్రతిబించాయి.జంగుబాయిలో గోండు జీవనం,చిన్నప్పుడు పెళ్లి,స్వతంత్ర నిర్ణయాలు,మహిళల స్వేఛ్ఛ చూపిస్తాయి.శ్రీలత ' రెల్లు పూల జల్లు ,పిచ్చుక గూళ్లు,కెరటం"లో ఎత్తు పల్లాలు,సమస్యలు వర్ణించబడ్డాయి.బోయ జంగయ్య 'ఇప్ప పూలు'లో చిన్నతండా జీవనం,ఆర్థిక సమస్యలు,సారా పరిరక్షణ చూపబడ్డాయి. మోస్రం మనోహర్(2008) 'ఇప్పపూలు'లో ఆదిమవాసులు,వైద్య వజ్ఞానం, సమస్యలు వివరణ.సాహు 'నిర్ణయం,ర్త పింజర,మరట్ తడుం పాయెనా, గింగిజిమ్మ' లో జీవన పరిస్థితులు ప్రతిబింభిస్తాయి.కథల విభజన పరిశోధన సౌలభ్యంకోసం చాలా కథలు అనేక అంశాలను స్పృశిస్తాయి.తెలంగాణ గిరిజన కథా సాహిత్యం జీవనం,సంస్కృతి, పోరాటాలు, సమస్యలు, మత మార్పిడి,వైపరీత్యాలు, కరువు,శ్రమ దోపిడి స్త్రీ చైతన్య అంశాలను ప్రతిబింభిస్తుంది. పరిశోధనలు జి.శైలజమ్మ (2010 ఎంఫిల్ పద్మావతి), ఎ.నరసింహనాయక్ (ఉస్మానియా) సంధ్యాతివారి,డిడి, సురేష్, పి.శ్రీతల,జి.కమలాకర్‌లు ముఖ్యం.వ్యాసాలు సంధ్యాతివారి, జయధీర్ తిరుమలరావు,పి.చంద్ వంటివి విలువైనవి.ఈ సాహిత్యం చారిత్రక సమకాలీన కథలద్వారా సవవాళ్లు,బాధలు, సామా జిక సమస్యలను ప్రదర్శిస్తుంది. గతంలో పౌరాణిక ఊహాజనితంగా కనిపించిన గిరిజనులు ఆధునికంగా పట్టణ జీవనానికి సరిపోయే సమాన భాగసామ్యులుగా మారారు.

## ప్రైవేట్ ఆస్పత్రులపై దాడులు ఆర్‌ఎంపీలపై చర్యలకు సిఫారసు




**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**
అర్హత లేకున్నా వైద్యం నిర్వహిస్తున్నారని ఫిర్యాదు మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ రిజిస్టర్ డాక్టర్ లాలయ్య కుమార్, మహేష్ కుమార్ ఆదేశాల మేరకు కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ వర్మలు శనివారం హాలియా, నిడమనూరులో ప్రైవేట్ హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించి అర్హత లేకుండా ఆర్‌ఎంపీ వైద్యం చేస్తున్న నిడనూరులోని శ్రీ లక్ష్మీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సంధ్య డయాగ్నస్టిక్ సెంటర్, శివ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, హాలియాలోని స్టార్ క్లినిక్, దాసు ఫస్ట్ ఎయిడ్ సెంటర్, వెంకట్ పద్మ క్లినిక్లపై దాడులు నిర్వహించి నిర్వాహకులైన ఆర్‌ఎంపీలు వైద్యులు కాశయ్య, స్వాతి, బాలకృష్ణ, సయ్యద్, పాండు, దాసులపై ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంసి చట్టం ప్రకారం ఎంబిబిఎస్, అంతకంటే ఉన్నత డిగ్రీ కలిగి తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులు మాత్రమే వైద్యం నిర్వహించాలని అలా కాకుండా ఆర్ఎంపి వైద్యులు ఎలాంటి ఇంజక్షన్లు, సెలైన్లు ఇవ్వడం, మందులు రాయడం చట్ట విరుద్ధమని కౌన్సిల్ హెచ్చరించినట్లు పేర్కొన్నారు. వీరిపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సిఫారసు చేస్తున్నామని పేర్కొన్నారు.

## మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**
మహిళలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. అనుముల మండలం వ్యాప్తంగా మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తామన్నారు. అనంతరం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ భవ్య గర్భిణీ స్త్రీలకు గర్భకోష వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. యువతుల్లో రోగనిర్ధారణ, ఎనీమియా, రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 182 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ తావునాయక్, పీహెచ్ఓ లుర్దు మేరీ, హెచ్ఈ అనసూయ, సూపర్వైజర్స్ వెంకటేశ్వర్లు, తబిత, హెల్త్ అసిస్టెంట్ సైదులు, జావేద్, దయాసాగర్, లకు పతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, మోనిక, డీఈవో పావని, ఏఎన్ఎం స్వాతి, ఎం ఎల్ హెచ్ పి నాగరాజు, నందిని, ఝాన్సీ, నీరజ, మంజుల, మోనిక తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీతకార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయాలి

**హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్ 20:**



ఈనెల 25వ తేదీన హాలియాలో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు పిలుపునిచ్చారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఈ వృత్తిలో ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని వాటి నివారణకు ప్రతి గ్రామంలో అర్హులైన కల్లు గీతా కార్మికులకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న జరిగే మహాసభకు కల్లు గీత కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్లచెరువులో ముమ్మరంగా యూరియా పంపిణీ



**కూసుమంచి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో శనివారం నాల్గవ విడత యూరియా బస్తాలను అగ్రికల్చర్, సొసైటీ, పంచాయతీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. అగ్రికల్చర్ ఏఈవో రవీందర్ ఆధ్వర్యంలో 441వ టోకెన్ నుంచి 550 టోకెన్ వరకు మొత్తం 110 యూరియా బస్తాలను జీళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని జీళ్లచెరువు, కేశ్వాపురం, మునిగేపల్లి, అగ్రహారం, గోపాలరావుపేట రైతులకు పంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈవో రవీందర్ మాట్లాడుతూ రైతులందరికీ యూరియాను పంపిణీ చేస్తున్నామని, వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు యూరియా జీళ్లచెరువుకు వచ్చిందన్నారు. రైతులందరికీ సరిపడా యూరియాను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, సునీల్, సిబ్బంది రమేష్, గోపి, నాగయ్య, వెంకన్న, గ్రామ దీపిక మోనిక పాల్గొన్నారు.

## సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

### ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్

**నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**
విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది వాలంటీర్లతో రామన్నగూడెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శనివారం నాడు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని, ఏడు రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో గ్రామంలో ప్రధానంగా స్వచ్ఛభారత్, మొక్కల నాటడం, ఆరోగ్య శిబిరం, మూఢనమ్మకాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్, కెరీర్ గైడెన్స్ రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన సమావేశంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉత్తమ పౌరుడిగా ఎదగడానికి మంచి వేదిక ఎన్ఎస్ఎస్ అని, ఎన్ఎస్ఎస్ లో చేరడం వల్ల వాలంటీర్లు సద్గుణాలను పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ మచ్చా సోమయ్య, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్, కవిరాజ్, బాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి ఉపాధ్యాయ బృందం బుచ్చిరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కుటీర నిర్మాణ పనులకు 2 లక్షల 75వేలు విరాళం..

**నరసింహుల పేట సెప్టెంబర్20 ప్రభాతవార్త**
మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కుటీర నిర్మాణ పనులకు ఇద్దరు భక్తులు 2లక్షల 75వేల చెక్కులను అందించారు. శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ కు చెందిన ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రయివేట్ లిమిటెడ్ అధ్యక్షులు సంకూరి జయప్రకాశ్ 2లక్షలు సీనియర్ పాత్రికేయులు పగిడిమర్రి సూర్యనారాయణ 75వేలు మొత్తం 2లక్షల75వేల చెక్కులను స్థానికుడు ఎనగండ్ల కృష్ణారెడ్డి సమక్షంలో అయ్యప్ప భక్తులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాను ఎంతో ఎత్తుకు ఎదిగానని ప్రతి ఒక్క అయ్యప్ప మాలదారులు మండల దీక్షను నియమనిష్టలతో చేస్తే ఆ స్వామి అనుగ్రహం కలుగుతుందని తెలిపారు.

## రాజకీయాలలో మహిళలు కీలక పాత్ర పోషించాలి



**గరిడేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
ప్రస్తుత రాజకీయాలలో మహిళలు కీలక పాత్ర పోషించాలని మాజీ జెడ్పిటిసి ఎంపీపీ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చామకూరి రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఆయా గ్రామాల మహిళ కమిటీ అధ్యక్షురాలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మహిళలకు వివరించాలని కోరారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నియోజకవర్గాలలో విద్యాలయాల ఏర్పాటు మంత్రి ఉత్తమ్ కృషి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. మహిళలు చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి సులభంగా వెళ్తాయని మీరందరూ కార్యక్రమాల్లో భాగస్వాములై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు పరిపాలనలో ముందుండాలని ఆయన కోరారు. అనంతరం మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ లకు మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళా కమిటీ అధ్యక్షులు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కొనిజర్ల మండలంలో ఆగని మట్టి మాఫియా...? అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు లారీలను పట్టుకున్న మైనింగ్ అధికారులు..!

**కొణిజర్ల సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:**



మండల పరిధిలో పలు గ్రామాల్లో ఏదేచ్ఛగా మట్టి మాఫియా కొనసాగిస్తూ అక్రమంగా మట్టి తరలిస్తూ జేబులు జేబు నింపుకుంటున్నారని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా శనివారం మండల పరిధిలో తనికెళ్ళ గ్రామం సమీపంలోని గుట్టల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మైనింగ్ అధికారులు రంగ ప్రవేశం చేసి ఐదు టిప్పర్ లారీలను పట్టుకొని, సీజ్ చేసి స్థానిక కొణిజర్ల పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఇట్టి మట్టి దందాను మండలానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడి అండదండలతో జెసిబిలు పెట్టి అక్రమంగా మట్టితోలకాలు కొనసాగిస్తున్నట్లు అనుమానం.. కాగా ఈ మట్టినిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తోలుతున్నామనే పేరుతో ప్రైవేటు ప్లాట్లకు తోలుతూ లక్షలాది రూపాయలు గడిస్తూ జేబులు



నింపుకుంటున్నారనేది ప్రజల విమర్శ . ఇలా యదేచ్ఛగాఅక్రమ మట్టితోలకాలతో ప్రకృతి ప్రసాదించిన గుట్టలు కనుమరుగవుతున్నాయని, మునుముందు కొనసాగితే పర్యావరణ పరిరక్షణకు విఘాతం కల్పించడమేనని తెలిపి, ఇందులో ఎవరెవరు పాత్ర ఉందనే వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## ఆసరా పెన్షన్లు పెంచాలి విహెచ్‌పిఎస్,ఎమ్మార్పిఎస్ డిమాండ్



**గట్టుప్పల్,20సెప్టెంబర్,ప్రభాతవార్త:**
వృద్ధులకు, వికలాంగులకు కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు పెన్షన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మొద్దు గణేష్ డిమాండ్ చేశారు. విహెచ్‌పిఎస్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనపేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. రెండేళ్ల గడిచినా వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ హామీని అమలు చేయకపోవడం సిగ్గుచేటని, నియంతృత్వపోకడలకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, లేనియెడల విహెచ్‌పిఎస్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులుఖమ్మం చంద్రయ్య, దుబ్బాక మల్లేష్, ఖమ్మం శ్రీనివాస్, ఖమ్మం ముత్తమ్మ, చంద్రమ్మ, దుబ్బాక యాదమ్మ, కుర్మతి సాయిలమ్మ, శ్రీశైలం, ఖమ్మం నరేష్, రాజశేఖర్, సందీప్, ఎర్ర కుమార్, ప్రభాకర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ డా.కోడి శ్రీనివాసులు



**నాంపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:**
బతుకమ్మ సంబరాలను నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు పాల్గొని గౌరీదేవికి పూలమాలవేసి పూజ చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింట్లో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, బంధాలను, అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు 9రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజి స్తారని, మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరిరోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణలతో పూలతో అలంకరి ంచుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ విద్యార్థులు నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశాన్నివివరించారు. గౌరీమాత వేషధారణలో చిన్నారులు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, నరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పువ్వులను పూజించే అరుదైన సంప్రదాయం తెలంగాణకే సొంతం

**ఇనుగుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**
ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజించే అరుదైన సంప్రదాయం కేవలం తెలంగాణాకే సొంతమని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య అన్నారు మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం బతుకమ్మ ఫ్రీ ఫెస్టివల్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు సాంఘిక సంక్షేమ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు రంగు రంగుల పువ్వులను సేకరించి చూడ ముచ్చటైన బతుకమ్మలను తయారుచేసి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి చాటి చెబుతూ ఆడి పాడారు

# ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జన వేడుకలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):*

జిల్లా కేంద్రంలోని 27వ వార్డు ఆర్ కె గార్డెన్స్ వద్ద గత ఆరు సంవత్సరాలుగా బొడ్డెమ్మ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ముందుగా తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే సంప్రదాయ పండుగ బొడ్డెమ్మ. సకల కష్టాలు, అరిష్టాలు తొలగిపోవాలని కోరుతూ గౌరీదేవి రూపంలోని బొడ్డెమ్మను తొమ్మిది రోజుల పాటు మహిళలు పూజించిన అనంతరం బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారు. వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆడి పాడారు. అనంతరం బొడ్డెమ్మ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ బొడ్డెమ్మ పిల్లల పండుగ అయితే బతుకమ్మ పెద్దల పండుగ అని అన్నారు. బొడ్డెమ్మ పండుగ ఒక పురాతన వేడుక అని తెలిపారు. అత్యంత వైభవంగా జరిగే బొడ్డెమ్మ పండగ ద్వారా స్నేహపూరిత వాతావరణం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. బొడ్డెమ్మను పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరతాయనే నమ్మకం ఉందన్నారు. తొమ్మిది రోజుల



తర్వాత బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారని, ఆ మరుసటి రోజు అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోగూడ భాగ్యలక్ష్మీ, శానాల సబిత, చిన్నబత్తిని మేరి, బొజ్జ విజయ, చెన్నబోయిన జ్యోతి, భాగ్య, మద్దెబోయిన కవిత, బొజ్జ విజయ, కొమ్రరాజు పద్మ, జాజిరాల శైలజ, దండి సరిత, నామ లలిత, పేర్ల కల్పన, వట్టె స్వప్న, సరిత, లలిత, పద్మ, కొమిరి శెట్టి అనూష, బిక్షమ్మ, సట్టు రేణుక, మరి పెల్లి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# మారయ్యకు నివాళులర్పించిన దైద రవీందర్

*రామన్నపేట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*



మండలంలోని నీర్నంల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి నోముల పద్మ భర్త నోముల మారయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం జరిగిన దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని మారయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట సంగం సుదర్శన్, సల్ల సత్య ప్రకాష్, మంగినపల్లి కొండల్ రెడ్డి, ఆవుల పర్వతాలు, ఆర్. యాదయ్య ,ఎన్ .యాదయ్య, శివ ,విజయ్, నరసింహ, రమేష్, నరేందర్ ,శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*.సూర్యాపేట, సెప్టెంబర్20, (ప్రభాతవార్త):*

ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు .నేటి సాంకేతిక, కృత్రిమ మేధస్సు యుగంలో స్వతంత్రంగా ఆలోచనలతో భవిష్యత్తులో ఏమి అవ్వాలో ఆలోచిస్తూ దాని చేరెందుకు పట్టుదలతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి నుండి డిగ్రీ వరకు చాలాక్లిష్టమైన పరిస్థితులు విద్యార్థులకు ఉంటాయని ఇక్కడ మనం ఎంత మంచిగా సబ్జెక్టు లు నేర్చుకుంటామో దానిమీదనే జీవితం మొత్తం ఆధారపడి ఉంటుందని అన్నారు. జీవితంలో జరిగే ముఖ్యమైన అంశాలను నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ పెట్టి ఏ సబ్జెక్టుపై ఆసక్తి ఉంటదో ఆ సబ్జెక్టు పై నైపుణ్యాలు, పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి కల్పన అవకాశాలు దొరుకుతాయని సూచించారు. విద్యార్థినిలు మంచిపోషకాహారం, తీసుకోవడం ద్వారా మంచి ఆలోచనలు వస్తాయని తద్వారా మంచిఅలవాట్లు, అలవర్చుకోవచ్చని హెల్తీ బాడీ ,హెల్తీ బ్రెయిన్ కాబట్టి పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలనితెలియజేశారు. పదో తరగతి వరకు బయట ప్రపంచంతో అంతగా సంబంధం ఉండదని పాలిటెక్నిక్ కాలేజీలో చేరిన తర్వాత నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సబ్జెక్టులపై ఆసక్తిపెంచుకుంటూ, భవిష్యత్తులో ఏమి అయితే పదిమందికి మేలుచేకూర్చగలమోతల్లిదండ్రులు, అధ్యాపకుల సలహాలు తీసుకొని ఒకలక్ష్యాన్నిఎంచుకొని ఆలక్ష్యం, చేరుకు నేలాప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని, సమాజంలో మనం చేసే పని ద్వారానే గుర్తింపు దక్కుతుందని ఈసందర్భంగా కలెక్టర్ అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో 95!! ఉత్తీర్ణత రావటం అలాగే గ్రాడ్యుయేట్ పూర్తి అయినా అందరికిమంచిఇంజనీరింగ్, కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్ రావటం చాలా సంతోషకర విషయం అని ఇలాగే మంచిగా చదువుతూ ఉన్నత స్థానాలకుచేకూరాలని, కలెక్టర్ఆకాంక్షించారు. అనంతరం 108 మంది విద్యార్థినిలకు, గ్రాండేషన్ పట్టాలసర్టిపికెట్లు, అందజేశారు. ఈకార్యక్రమానికి పరిశ్రమల శాఖ జిఎం సీతారాం ప్రిన్సిపల్ సుజాత హెచ్ ఓ డి లు బివి రావు, రాజేశ్వరరావు, అంజయ్య, అధ్యాపకులు సిబ్బందితదితరులుహాజరయ్యారు.

# కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):*

మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు, విద్యార్థుల సంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో ప్రకృతిలో లభించే అన్ని రకముల పూలను సేకరించి బతుకమ్మ, బతుకమ్మ అంటూ ఆటపాటలతో పాడి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ వంగూరి స్వాతి, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఉపాధ్యాయురాలు బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*ఆత్మకూర్(ఎస్), సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)..*

మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో శనివారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడి వేడుక వాతావరణాన్ని అలరించారు. పేపర్‌తో చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణలో జరుపుకునే అతిపెద్ద పండుగ అని, మన సాంస్కృతిక సంప్రదాయాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు రుక్మిణి, జ్యోతి, నిర్మల, లక్ష్మి, స్వప్న, భవాని, హుస్సేన్ బి, అలాగే ఉపాధ్యాయులు భూతం, యాకమల్లు, రమేష్, శ్రీను, కరుణాకర్, తిరుమలేష్, గణేష్, శ్రీధర్, కృష్ణయ్య బాబు, రంగారెడ్డి, డానియల్ పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**హర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ జిన్నె రమాదేవి అన్నారు. శనివారం మహర్షి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచే వరకు పోరాటం ఆగదు

*ఆత్మకూర్ (ఎస్) సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



..దివ్యాంగులు, వితంతువులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పింఛను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శనివారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతకుల రాజన్న మాదిగ మాట్లాడుతూ, 20 నెలలుగా పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం పట్టించుకోవడం దారుణం అని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు ..6000, చేయూత పెన్షన్ దారులకు ..4000 పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కొప్పుల కళింగరెడ్డి, నగరే కృష్ణ, బొడ్డు నవీన్, మొలకలపల్లి వీరమ్మ, యాతాకుల ముత్యాలు, మధు, సాయి, కాంతమ్మ, ఎల్లమ్మ, రాములు, పావయ్య, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యా భారతిపాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

తుంగతుర్తి . సెప్టెంబర్ 20. ప్రభాతవార్త ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ముందస్తు గా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తీరక్క పూలతో రంగులతో బతుకమ్మను పేర్చారు అనంతరం పూజలు చేసి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు . పి మల్లయ్య. ఉపాధ్యాయు లువెంకట గోపాల్. అంబటి రమేష్ ,రామచంద్రు, అనిత, సునీత,. సరిత, ఉమా, స్వప్న, రాధా తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):*

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన జిల్లాల రోహిత్ రెడ్డి తండ్రి కీ.శేలు జిల్లాల బుచ్చి రెడ్డి ( రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ ) దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, భాషబోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రా రెడ్డి, కోరే బిక్షపతి, లగ్గాని రమేష్, మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, ఏనుగు అంజి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు, కొడిమల యాదగిరి, సప్పిడి పురుషోత్తం రెడ్డి, సత్తయ్య, దయాకర్, బద్దం మధుసూదన్ రెడ్డి, శాంతన్ రాజు, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా సద్దుల సంబరాలు.

*తిరుమలగిరి సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యందు ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి నగేష్ ఉపాధ్యాయులు ఉపేంద్ర , రిషిక, అనిత ,మాధురి సరస్వతి ,ఉష ,జ్యోతి అరుణ పర్వీన్ ఉమారాణి మమత పాష పీటర్, నర్సయ్య , సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

